ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 4 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మరోసారి షాకిచ్చిన బంగారం, వెండి ధరలు

మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటారు. ఇక అందులోనూ మన దేశంలో గోల్డ్‌కి మరింత పాపులారిటీ ఎక్కువ. ఇక ఈ మధ్య కాలంలో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకరోజు రేట్లు తగ్గి కాస్త ఊరటనిస్తుంటే మరో రోజు పెరిగి అమ్మో అనిపిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు రెండు రోజుల నుంచి కాస్త తగ్గుముఖం పట్టాయి. దీంతో పసిడి ప్రియులు కాస్త ఊపిరి పీల్చుకునే లోపే మళ్లీ బంగారం ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో నేడు బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news




## 9 రాష్ట్రాలు, 3 యూటీల్లో నేటి నుంచే సర్

- వచ్చే ఏడాది ఫిబ్రవరి ఏడో తేదీ వరకు కొనసాగే ఈ ప్రక్రియలో 51 కోట్ల మంది ఓటర్లు పాలుపంచుకోనున్నారు
- ఈ రెండో దశ 'సర్' ప్రక్రియ కిందకు వచ్చే యూటీలు, రాష్ట్రాలు ఏవనేది ఈసీ వర్గాలు వెల్లడి
- తుది జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న ఈసీ విడుదల చేస్తుంది
- స్వాతంత్ర్య భారతంలో 'సర్' ప్రక్రియను ఈసీ చేపట్టడం ఇది తొమ్మిదోసారి

6లో



## భారత పుత్రికలు చరిత్ర సృష్టించారు

- ప్రైవేట్‌రంగంలో పరిశోధనలు ప్రోత్సహించేందుకు రూ.లక్ష కోట్లతో నిధి
- విజయాన్ని చూసి గర్విస్తున్నా నని.. ఈ విజయం దేశంలోని కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది
- శాస్త్రవేత్తలు అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించారు
- ఎన్డీయే అంటే వికాసం.. మహాగఠ్ బంధన్ అంటే వినాశనం
- రాష్ట్రంలో మరోసారి ఏన్డీయే ప్రభుత్వం ఏర్పడేలా తొలిసారి ఓటువేసే వారు తమ హక్కును వినియోగించుకోవాలి

# టిప్పర్ టెర్రర్



### ఓవర్ లోడ్ కంకరతో ఆర్టీసీ బస్సును ఢీకొన్న వాహనం
### వికారాబాద్-హైదరాబాద్ హైవేపై ఘోర ప్రమాదం






2

- ఘటనకు ముందు పలు వాహనాల్ని దాటిన టిప్పర్
- గుంతను తప్పించబోయి బస్సు మీదకు నేరుగా..
- డ్రైవర్ వెనక ఉన్న బస్సు భాగం నుజ్జునుజ్జు
- టిప్పర్ ఒరిగిపడి కంకర కుప్పలా మారిన బస్సు
- కంకర మీదపడి.. ఊపిరాడక ఎక్కువ మంది మృతి
- అరగంటలోపే అందర్నీ వెలికితీసినా దక్కని ప్రాణాలు
- 8 మంది మృతదేహాలపై ఎలాంటి గాయాలూ లేవు
- మృతుల్లో 13 మంది మహిళలు, ఒక పసికందు

*ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళుతోంది! టిప్పర్ చేవెళ్ల నుంచి వికారాబాద్ వెళుతోంది! రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఉన్న మూల మలుపు వద్ద రెండూ ఎదురెదురుగా వచ్చాయి! 40 టన్నుల సామర్థ్యం కలిగిన టిప్పర్‌లో 55 టన్నుల కంకర వేశారు! లారీ బాడీని మించి కంకరను ఓవర్ లోడ్ చేశారు! దానికితోడు టిప్పర్ అతి వేగంగా దూసుకొచ్చింది! మూల మలుపులో ఓ చిన్న గుంతను డ్రైవర్ చూశాడు! దానిని తప్పించడానికి ప్రయత్నించాడు! అంతే.. అతి వేగంగా ఆర్టీసీ బస్సును ఢీకొన్నాడు! అతి వేగం కారణంగా లారీ బ్యాలెన్స్ తప్పింది! లారీ బాడీ మొత్తం బస్సువైపు ఒరిగింది! అందులోని కంకర బస్సులో కుప్పగా పడిపోయింది! దాదాపు 20-30 టన్నుల కంకర మీద పడడంతో బస్సులో కుడివైపు ముందు భాగంలో కూర్చున్నవాళ్లు దాని కింద సజీవ సమాధి అయిపోయారు!*

## ఓట్లు చీలి బీజేపీయే కింగ్



- త్రిముఖ పోరులో మాదే గెలుపు..
- కేసీఆర్ మళ్లీ సీఎం అంటూ కేటీఆర్ పగటి కలలు
- కేసీఆర్ 2 గంటలు పాదయాత్ర చేసి ఓటడగాలి
- ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ డీల్
- మజ్లిసను బీఆర్ఎస్, కాంగ్రెస్ పెంచి పోషించాయి
- 2, 3 వేలకు ఓటు అమ్ముకోవద్దు
- మీడియాతో చిట్‌చాట్, ఎన్నికల ప్రచారంలో కిషన్ రెడ్డి

## ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తాం




- ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అంతర్జాతీయ సాంకేతికతను వినియోగిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి
- ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ ప్రాజెక్టును పూర్తి చేసుకోలేం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్‌కు శాశ్వత పరిష్కారం చూపుతాం
- మంత్రులు ఉత్తమ్,కోమటిరెడ్డితో కలిసి హెలిబోర్న్ ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ సర్వే పనులకు ప్రారంభం

మహబూబ్‌నగర్

శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) ప్రాజెక్టును ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఎట్టిపరిస్థితుల్లోనూ పూర్తిచేసి తీరుతామని.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రపంచ స్థాయి అధునాతన సాంకేతిక పరిజానాన్ని వినియోగిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు కోసం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కృష్ణా నది పక్క నుంచి సొరంగం తవ్వకం అత్యంత సవాల్‌తో కూడుకున్నదని.. ఇలాంటి ప్రాజెక్టు మరెక్కడా లేదన్నారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలసి సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద ఎస్ఎల్‌బీసీ - మిగతా 2లో

## అవినీతి సొమ్ముతో గెలిచేందుకు బీఆర్ఎస్ యత్నం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడి సంపాదించిన రూ.లక్ష కోట్లను బీఆర్ఎస్ ఇప్పుడు రాజకీయాల్లో ఉపయోగిస్తోంది






## ఒక్క చాన్సిస్తేనే రాష్ట్రం భ్రష్టుపట్టింది

మరో చాన్స్ కావాలా?

- బోరబండ రోడ్ షోలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్
- కారు-బుల్డోజర్ పోటీలో బుల్డోజర్‌ను ఓడించాలని పిలుపు

హైదరాబాద్

కారు-బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న పోటీలో పేదలపైకి బుల్డోజర్ రాకుండా ఉండాలంటే, హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కారు గుర్తునే గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా సోమవారం రాత్రి బోరబండలో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సీఎం కుర్చీ కాపాడుకునేందుకు మాత్రం రాహుల్‌గాంధీకి, ఢిల్లీకి వందలు, వేల కోట్లు పంపే రేవంత్‌రెడ్డికి పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు మాత్రం పైసలుండవని దుయ్యబట్టారు. ఒక్క ఛాన్స్ అని - మిగతా 2లో



## పరిస్థితి దిగజారినప్పుడు కాదు.. ముందుగానే సిద్ధం కావాలి

- ఢిల్లీ వాయు కాలుష్యంపై 'సుప్రీం' వ్యాఖ్యలు..!
- పరిస్థితి మరింత దిగజారినప్పుడు మాత్రమే అధికారులు చర్యలు తీసుకోకూడదు
- 37 స్టేషన్లలో తొమ్మిది మాత్రమే నిరంతరాయంగా పని చేస్తున్నాయి

6లో

# కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

టి. భాస్కర్ రెడ్డి

**నల్గొండ నవంబర్ 3 ప్రభాత సూర్య** బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు టి. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్స్ సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటికి వినతి పత్రం అందజేసి పలు సమస్యలను వివరించారు. గత రెండు సంవత్సరాల క్రితం నూతన నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్ వారికి బిల్లులు ఇప్పటివరకు బకాయిల బిల్లులు చెల్లించకపోవడం చాలా బాధాకరమని కుటుంబ పోషణ ఎలా గడుస్తది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కు కాంట్రాక్టు వారు పలుమార్లు కలెక్టర్,, మంత్రులకు,, వివరించిన ఫలితం శూన్యమని తెలిపారు. అప్పు తెచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములై అనేక ప్రాజెక్టులు గానీ నూతన నిర్మాణాలు చేపడితే ఇప్పటివరకు ఒక నయా పైసా కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదు ఈ ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి నిర్మాణాలు చేపట్టిన ప్రతి కాంట్రాక్టర్కు బిల్లు చెల్లించాలని ఆఖరుకు లక్షా,, రెండు లక్షల రూపాల కాంట్రాక్టు వారికి కూడా ఇప్పటివరకు రూపాయ చెల్లించలేదు.రాష్ట్ర ప్రభుత్వానికి విన్నపం కాంట్రాక్టు వారికి పెండింగ్ నిధులను విడుదల చేసి కుటుంబాలను



ఆదుకోవాలని వేడుకున్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర కోశాధికారి సంతోష్ రెడ్డి, కార్యదర్శి ఖురేషి, టి వెంకటరెడ్డి, రామలింగయ్య,, సత్తిరెడ్డి, బొంత ఎల్లయ్య, ఏ. నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 03( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి జంగయ్య(బద్రి) మాతృమూర్తి నాతి వెంకటమ్మ అనారోగ్య కారణంతో గత పది రోజులు క్రితం మరణించడం జరిగింది. సోమవారం జనగాం గ్రామంలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు గౌడ్ హాజరై కీ.శే. వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కా లేక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగల సైదులు గౌడ్, పొలగొని వెంకటేశం, బొల్లెపల్లి భిక్షం, మంచాల టేకుమట్ల యాదగిరి, ఐతరాజు రాజు, నాతి నరేష్ గౌడ్, బొంగు నవీణ్ గౌడ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టడానికి వెళ్లి నీట మునిగిన చిన్నారులు

ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మృతి
అమీన్పూర్ లో తీవ్ర విషాదం నింపిన ఘటన
తల్లితండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిఐ కె.నరేష్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 3:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని అర్బన్ రైస్ స్ప్రింగ్ ఈస్ ఇన్ ద ఏయిర్ కమ్యూనిటీలో నివాసం ఉంటున్న ఇద్దరు బాలికలు, ప్రజ్ఞ(9) మరియు అద్విక రెడ్డి(8), కమ్యూనిటీ స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టడానికి వెళ్లి నీట మునిగి పోయారు. వారిని కోన ఊపిరితో బయటకు తీసినప్పటికీ, చికిత్స పొందుతూ మరణించారు. ప్రజ్ఞ(09), చికిత్స పొందుతూ లోటస్ హాస్పిటల్, మియాపూర్ లో రాత్రి 11:03 గంటలకుమరణించింది. ఆద్విక రెడ్డి(08) హోలిస్టిక్ హాస్పిటల్, కొండాపూర్ సోమవారం తెల్లవారు జామున 02:00 గంటలు మరణించి నట్లు పోలీసులు ఒక ప్రకటన విడుదల చేశారు. పిల్లల తల్లిదండ్రులు అర్బన్ రైజ్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ వారు ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం, అజాగ్రత్త, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తూ పోలీసులకి పిర్యాదు చేసారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అమీన్‌పూర్ సిఐ కె.నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై తదుపరి విచారణ జరుగుతుందన్నారు. ఈ దురదృష్టకర సంఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం.



భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. స్విమ్మింగ్



పూల్స్ వద్ద భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలి మరియు పర్యవేక్షణను పటిష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# సంస్కృతి సంప్రదాయాల నాటక కళాకారులకు ఘన సన్మానం

**పెబ్బేరు నవంబర్ 3 ప్రభాత సూర్య న్యూస్** వీరబ్రహ్మేంద్రస్వామి 417 వ జయంతి ని పురస్కరించుకొని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మిత్ర కల నాట్యమండలి వారి ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్నగర్ మున్సిపల్ టౌన్ హాల్లో శ్రీకృష్ణ రాయబారం పౌరానిక నాటకంలో శ్రీకృష్ణుడు పాత్ర పోషించిన నారాయణ కు ప్రేక్షకులు అభినందనలు తెలిపారు. సాయంత్రం స్వాతంత్రం కావాలి అనే సాంఘిక నాటకం ప్రదర్శన అనంతరం ఆధ్యాత్మిక గురువులను కళాకారుల సన్మానంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రచార కార్యదర్శి . కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సితార వెంకటేశ్వర్లు గారిని మిత్ర కళా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి నారాయణ జగపతిరావు చేతుల మీదుగా శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. సితార వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. మరుగున పడుతున్న మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను వెలికి తీసి నాటక రూపంలో ప్రజలోకి తీసుకెళ్లి ప్రదర్శనలు చూపాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజా ప్రభుత్వం

:పబ్బు రాజు గౌడ్



**చౌటుప్పల్.నవంబర్ 03. ప్రభాత సూర్య :** పేదల సొంతింటి కలను నెరవేర్చి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజా ప్రభుత్వమని మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ అన్నారు. సోమవారం మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు నామాని జయమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ , మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ , గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



**చౌటుప్పల్. నవంబర్ 03. ప్రభాత సూర్య:** దేశ రక్షణ వ్యవస్థపై సైనికుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను జాతీయ రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందువుల పైన, భారత దేశ సైనికులపైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్ మీద ఉన్నటువంటి ప్రేమ పుట్టిన దేశం మీద లేకపోవడం సిగ్గుచేటన్నారు.గతంలో భారత సైన్యం యొక్క పోరాటాన్ని అవమానపరిచి మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి తెలంగాణ ప్రజలు చెప్పిన గుణపాఠమే కాంగ్రెస్ పార్టీకి కూడా ఏదో ఒక రోజు అదేగతి పడుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, యాస అశోక్ రెడ్డి,పబ్బతి శేఖర్ గౌడ్, కట్ట కృష్ణ, లగోని పాండు,పోట్టబత్తిని బాలరత్నం,పులిగిల్ల శ్రీనివాస్ చారి,అల్మాస్పేట గౌతమ్, గుర్రం రవీందర్, పాలాది పాండు,మద్దోదు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

? తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి




**హైదరాబాద్, నవంబర్ 03( ప్రభాత సూర్య)** హైదరాబాద్ అబ్బిగూడ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక చేవెళ్ల బస్సు ప్రమాద సంఘటనపై స్పందిస్తూ రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజీ సమీపంలో ఆర్టీసీ బస్సు కంకర టిప్పర్ ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదం ఎంతో విషాదకరమని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. రోడ్డు ప్రమాద దుర్ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం ,మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు ,గాయాలపాలైన వారిని తక్షణమే మెరుగైన వైద్యం అందించాలిని డాక్టర్ లకు సూచించిన గోపి రజక. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల చలో హైదరాబాద్ గోడపత్రిక ఆవిష్కరణ




**చౌటుప్పల్. నవంబర్ 03. ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 7న పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తలపెట్టిన భారీ నిరసన దీక్ష కొరకు "చలో హైదరాబాద్' 'విజయవంతం కొరకు గోడపత్రికలను, బ్రోచర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చౌటుప్పల శాఖ అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్యలు సోమవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పెన్షనర్ల సమస్యల సాధనకై చేపట్టిన భారీ నిరసన దీక్షలో అందరూ పెన్షనర్లు పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా పెన్షనర్లకు నగదు రహిత ఉద్యోగుల ఆరోగ్య పథకంలో సేవలు అందించాలని, పెన్షనర్లకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలన్నీ ఏక మొత్తంలో చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న కరువు భత్యం బకాయిలు చెల్లించాలని వారన్నారు. 01 జూలై 2023 నుండి పే రివిజన్ కమీషన్ అమలు చేస్తూ బకాయిలు చెల్లించాలన్న న్యాయమైన కోరికల సాధనకై చేపట్టిన భారీ నిరసన దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆర్థిక కార్యదర్శి బడుగు శ్రీరాములు, ఉపాధ్యక్షులు నారగోని కృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. బిక్కు నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బద్దం వసంత, ముఖ్య నాయకులు చోల్లేటి రాజయ్య, బాతరాజు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గర్దాసు చంద్రకళ దశదిన కార్యక్రమానికి హాజరైన

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ
కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు ఉప్పల లింగస్వామి




**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 03(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గర్దాసు చంద్రకళ దశదిన కార్యక్రమం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంద యాదయ్య యాదవ్, గునీగంటి రాజు గౌడ్, ఏలే సతీష్ నేత, కమ్యూనిస్టు పార్టీ నాయకులు రుద్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## పహానిలో పేరు నమోదు చేయుట కలెక్టర్ కు వినతి పత్రం




**నల్గొండ నవంబర్ 3 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా సోమవారం మల్లు శంకరాచారి,, పరిపూర్ణ చారి, లు వినతి పత్రం అందజేసి తమ సమస్యలను గుర్తు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు మేము అనగా చింతపల్లి మండలం కుర్రోడు గ్రామం నల్గొండ జిల్లా. మల్లోజ్ విష్ణుమూర్తి తండ్రి సంజీవ 1972 సంవత్సర లావణ్య పట్టా కలదు అట్టి సర్వేనెంబర్ 467/3 2002 వరకు మా నాన్నగారి పేరు విష్ణుమూర్తి పహాని లో పేరు కలదు . కానీ2003 నుంచి మా ఊరు గ్రామస్తుడైన చిరుమామిళ్ల సత్యనారాయణ తండ్రి పాపయ్య అప్పటినుంచి ఇప్పటివరకు పహానిలో పేరు వస్తుంది కావాలని కొందరు ప్రమేయము తో మామిళ్ళ సత్యనారాయణ మా నాన్న పేరును పహాని లలో పేరు తీసేసి వారు పేరు పెట్టుకున్నారు. కావున దీనిపై విచారించి చర్యలు తీసుకోగలరని మనవి మరియు కావున మాపై దయ తలచి పలుమార్లు ఆర్డిఓ, ఎమ్మార్వో కు ఈ సమస్య పై వివరించిన ఇప్పటివరకు సమస్య లభించలేదు కలెక్టర్ తక్షణమే న్యాయవిచరణ చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## ప్రమాదం అంచుల్లో వెళ్తున్న భారీ వాహనాలు

వాహనం పరిమితిని మించి ఓవర్ లోడ్ వేసుకొని వెళ్తున్న వాహనాలు



**సంస్థాన్ నారాయణపురం నవంబర్ 03:( ప్రభాత సూర్య)** గ్రామాలలో ప్రజలు రోడ్డు ఎక్కితే ప్రమాదానికి గురి అయితున్న పట్టించుకునే నాధుడే లేడు ,చౌటుప్పల్ మునుగోడు నల్లగొండ మధ్యలో ఊర్లలల్లో ఉన్న ప్రజలు, భయంతో బిక్కు బిక్కుమంటూ రోడ్లపై తిరగాల్సివస్తుంది అని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. టిప్పర్ లు వాళ్ళ పరిమితికి మించి ఓవర్ లోడ్ వేసుకొని లోడు పై పట్టాలు కట్టకుండా వొచ్చి ప్రతి రోజు ప్రతి ఊర్లో మూలమలుపుల దగ్గర ఓవర్ స్పీడ్ తో వెళ్లి, రోడ్డుపై కంకర, డస్ట్, మట్టి,కింద పడేసి వెళ్తున్నారు.దీని వల్ల బైక్,కార్ ఆటో లల్లో వెళ్లే వాళ్లు, నడుచుకుంటూ వెళ్తున్నవాళ్లు ప్రమాదానికి గురైతున్నారు అని అన్నారు. ఇలా ఇంతకముందు కూడా ఈ టిప్పర్ల వల్ల ప్రమాదానికి గురై చనిపోయినవాళ్ళు ఉన్నారు, కాళ్ళు చేతులు విరిగి అంగవైకల్యం కోల్పోయిన వాళ్లు ఉన్నారు,ఇకనైనా అధికారులు పట్టించుకోని ఇలాంటి వాహనాలు నిబంధనలను ఉల్లంగించి నడుపుతున్న వారిపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలని కాపాడాలని అన్నారు.

## పలు వార్డులను సందర్శించిన మున్సిపల్ కమిషనర్






-7,18,వార్డులలోకి వరద నీరు...

**చౌటుప్పల్.నవంబర్ 03. ప్రభాత సూర్య** :చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం భారీ వర్షం కురవడంతో 7,18 వార్డులలోకి భారీగా వరద నీరు ప్రవేశించింది.దీంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఆదివారం ఉదయం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి 7,12,18 వార్డులలో మాజీ కౌన్సిలర్లతో కలిసి వరద నీరు పారే ప్రదేశాలను సందర్శించి పరిస్థితిని పర్యవేక్షించారు. కాలనీలలోకి వరద నీరు ప్రవేశించిన పరిస్థితిని అక్కడి కాలనీవాసులు చరవాణిలో మున్సిపల్ కమిషనర్ ను సంప్రదించి పరిస్థితిని వివరించగా ప్రజల చరవాణికి స్పందిస్తూ ప్రజా ప్రతినిధుల సమన్వయంతో వరదకు ఇబ్బంది పడే వారి ఇంటి పరిసరాలను, కాలనీలను తమ సిబ్బందితో పర్యవేక్షిస్తూ, సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షానికి తంగడపల్లి వనం పరిసర ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీరు ఏడో వార్డు నుంచి 18 వ వార్డులోకి భారీగా నీరు ప్రవేశించినట్లు కాలనీవాసులు వారికి వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి ఎదురు కాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేశారు.అనంతరం గాంధీ పార్క్ సమీపంలో డ్రైనేజీ కాలువను జెసిబి తో శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఈ నితీష్ కుమార్, నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వార్డు ఆఫీసర్ సునీత, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్, బిల్ కలెక్టర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుటుంబ భరోసా పథకం

మృతుని కుటుంబానికి చెక్ అందజేసిన
వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నాయకులు



**ప్రభత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 3:** తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా పథకంలో భాగంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూరు గ్రామానికి చెందిన మర్యాగు సురేష్ 01.03. 2025 నాడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతడు కుటుంబ భరోసాలో ఉండటం వలన అతని కుటుంబానికి ఈరోజు ఒక లక్ష అరవై వేల రూపాయలు రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్ చెక్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం సంగారెడ్డి జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాస్పప్పాల, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి , పిఆర్ఓ బాలు,అందజేశారు ఉపాధ్యక్షులు ఎండి గౌస్, సహాయ కార్యదర్శి నందకుమార్ మరియు హత్నూర మండల అధ్యక్షుడు బంటు శివ ఆధ్వర్యంలో పల్పనూరు గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.

## అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న

:పరిశ్రమ యాజమాన్యం



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 3:** అటు హెచ్ఎం డిఏ.ఇటు గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా ఒక పరిశ్రమ యాజమాన్యం నిర్మాణం పనులు చేపడుతున్నారనీ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామ పరిధిలో నూతనంగా పరిశ్రమను నిర్మిస్తున్నారు.పరిశ్రమ నిర్మించాలంటే యాజమాన్యం నిర్మాణానికి అవసరమైన అన్ని విధాల అనుమతులు కలిగి ఉండాలి.కానీ ఇక్కడి పరిశ్రమ యాజమాన్యం మాత్రం ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా ఇప్పటికే ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు రేకులషెడ్డు నిర్మాణం చేశారని ఆరోపిస్తున్నారు.ఇంత జరిగినా గ్రామ పంచాయతీ, హెచ్ఎం డిఏ అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో పరిశ్రమ యాజమాన్యం ఇంకా నిర్మాణాలను చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఎంపీ ఓ గ్రామపంచాయతీ కార్యదర్శి. వివరణ ఈ విషయమై ఎంపీ ఓ యూసుఫ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రిజ్వాన్ లను వివరణ కోరగా పరిశ్రమ యజమాన్యం వద్ద గ్రామ పంచాయతీ కానీ,హెచ్ఎం డిఏ కానీ ఎలాంటి అనుమతులు లేకపోవడంతో అక్రమంగా నిర్మాణం పనులు చేయరాదని, నిలుపుదల చేయాలని నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించే వరకు కాలేజీల నిరవధిక బంద్

ప్రవేట్ డిగ్రీ .పీజీ కాలేజీ
అసోసియన్ సెక్రెటరీ జయరామయ్య




**పెబ్బేరు నవంబర్ 3 ప్రభాత సూర్య** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించేంత వరకు కాలేజీల నిరవధిక బంద్ కొనసాగుతుందని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రటరీ జయరామయ్య అన్నారు. సోమవారం పెబ్బేరు పట్టణంలో వీరభద్ర డిగ్రీ కాలేజీ విద్యార్థుల సమక్షంలో కాలేజీ బంద్ చేశారు. జయరామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 3 సంవత్సరాలుగా విద్యార్థుల స్కలర్షిప్, రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకపోవడం వల్ల కళాశాల నిర్వహణ భారంగా మారిందన్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించమని అడుగుతుంటే ప్రైవేటు కాలేజీలపై విజిలెన్సు దాడులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. కాలేజీలు బంద్ చేస్తే విద్యార్థుల చదువు అర్థాంతరంగా ఆగిపోతందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ వినోద్ కుమార్, కాలేజీ లెక్చరర్స్. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో

మేళ్లచెరువు కట్టపై గండి పూడ్చివేత




**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 03( ప్రభాత సూర్య):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నారాయణపురం మండలంలోని మేళ్లచెరువు నిండిపోయి, చెరువు కట్టపై ప్రమాదకరమైన గండి ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించి గండిని పూడ్చే చర్యలు చేపట్టి పంటలు రక్షించేలా ముందడుగు వేశారు.ఈ కార్యక్రమం రాజగోపాల్ రెడ్డి సూచనలతో, సహకారంతో పూర్తి చేయడం జరిగింది. రైతులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమమే మా లక్ష్యం సమస్యలపై వేగవంతమైన స్పందనకు ఇది ఒక చిన్న ఉదాహరణ. ఈ కార్యక్రమంలో అధికారులు ,నాయకులు: ఇరిగేషన్ ఏఈ జానయ్య, నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్ర రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు చిమిర్యల మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి ,కత్తుల లక్ష్మయ్య, వెలిజాల రామచంద్రం, వెంకటరెడ్డి, కేసాని దిలీప్, ఎర్ర సైదులు, దౌల నవీన్ తదితరులు పాల్గొన్నారు

## నల్గొండలో టి ఎన్ లేడీస్ టైలర్, మెహందీ డిజైన్ షాపు ప్రారంభం


మహమ్మద్ ఖాసీం మొద్దీన్




**నల్గొండ నవంబర్ 3 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణంలో మిర్యాలగూడ రోడ్ డైట్ కాలేజీ ఎదురుగా సోమవారం మహమ్మద్ ఖాసీం మొద్దీన్ టిఎన్ లేడీస్ టైలర్, మెహందీ డిజైన్,, షాపును ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ రోడ్డులో గల ఎలాంటి టైలర్ షాపు లేనందువలన నూతనంగా సోమవారం టి ఎన్ లేడీస్ టైలర్ మరియు మెహందీ డిజైన్ షాపుని ని ప్రారంభించడం జరిగింది. ప్రత్యేకమైన డిజైన్లతో, బోటిక్, బ్లౌజులను,, పికో ఫాల్స్,మొదలగు ట్రెడిషనల్, సాంప్రదాయ దుస్తులను ప్రత్యేకంగా కుట్టబడునని మరియు మెహందీ డిజైన్,, పెండ్లిలకు,, మరియు ఇతర శుభకార్యాలకు,, మెహందీ చేయబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంప్రదించవలసిన మొబైల్ నెంబరు :

## అనుమతి లేకుండా నా భూమిలో ఎలాంటి ప్రభుత్వ పథకాలు చేపట్టవద్దు అని

కలెక్టర్ కు వినతి



**నల్గొండ నవంబర్ 3 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి లో భాగంగా సోమవారం ఇడం మురళి తండ్రి రాములు చండూరు గ్రామం నివాసి కలెక్టర్ వినతిపత్రం అందజేసి సమస్యలపై మాట్లాడారు మా గ్రామంలో 95, 96 గల సర్వే నెంబర్లు మొత్తం విస్తీర్ణం 16 ఎకరాలు కలదు. ఈ యొక్క భూమి నా సొంత భూమి కావున నా అనుమతి లేకుండా నా యొక్క భూమిలో ప్రభుత్వ అభివృద్ధి, పథకాల అవసరాల నిమిత్తం మేరకు విశ్వసనీయ సమాచారం మేరకు ఉపయోగించుకుంటూరని గత నెల మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ పథకమును విశ్వసనీయ సమాచారం ప్రకారం ప్రారంభించారని ఇట్టి ప్రభుత్వ ప్రారంభ పథకమును ఆలోచన విధానాన్ని వెంటనే వెనుకకు తీసుకోవాలని లేనియెడల చట్టప్రకారం ముందుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ కాలనీ లో పలు అవస్థలు పై కలెక్టర్ కు వినతి



**నల్గొండ నవంబర్ 3 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కాలనీ సమస్యలపై కాలనీవాసులు కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఇండియన్ కాలనీలో సీ సీ రోడ్డు నిర్మాణం లేనందున చినుకు పడితే చిత్తుడిగా అవుతున్న మురికి కాలువల నిర్మాణం లేనందున దోమల బెడద ఈ అంశాలపై పలుమార్లు మాజీ కౌన్సిలర్ కు ప్రజా ప్రతినిధులకు తెలిపిన సమస్య పరిష్కారం కాలేదు కావున తక్షణమే నల్గొండ మున్సిపల్ కమిషనర్ దృష్టి సారించి తక్షణమే సిసి రోడ్ నిర్మాణం డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేపట్టాలని ఎక్కడో మారుమూల గ్రామాలు, గూడెం లు అభివృద్ధి చెందుతున్నాయని కూత వేటు దూరంలో కలెక్టర్ కార్యాలయం ఉన్న ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు తక్షణమే కలెక్టర్ దృష్టిసారించి ఇండియన్ కాలనీవాసులకు న్యాయం చేయగలరని మనవి. ఈ కార్యక్రమంలో సుభాషిణి, సరిత, రైస్, జానీ బాబా, గిరి, ప్రసాద్, ఆసిఫ్ హుస్సేన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పోలోజు పుల్లయ్య చారి మృతి బాధాకరం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ
కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి
కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి




**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 03( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పోలోజు పుల్లయ్య చారి వృత్తిరీత్యా గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ వెళుతూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు కొద్దిరోజులుగా మృత్యువుతో పోరాడుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. వారి కుటుంబాని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచాల ఇమాలి, ఎండి ఆజారుద్దీన్, పెద్దగోని వెంకటేష్, పోలోజు మధుచారి తదితరులు పాల్గొన్నారు

# కొల్లూరు టు బిహెచ్కె కాలాన్ని రాష్ట్రానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత :పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ , సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యమిస్తుంది. సంక్రాంతి నాటికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి. తొందరపడి 2 బిహెచ్కె ఇల్లు లబ్ధిదారులు అమ్ముకోవద్దు :గౌతమ్, గృహ నిర్మాణ శాఖ ఎండి. కొల్లూరు టు బిహెచ్కె కాలనీ అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకు :పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్. కొల్లూరు కాలనీ ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శవంతమైన కాలనీగా రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధ్యక్షతన కొల్లూరు టు బిహెచ్కె కాలనీలో వి ఎస్ టి కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రూ. 8 కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడి కేంద్రం నిర్మాణం పనులకు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భముగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ , సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ భవిష్యత్తులో ఎంతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన లక్షమంది ప్రజలు టు బిహెచ్కె కాలనీలో నివాస ఉండేందుకు విలుగా కాలనీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అన్నారు. కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణం క్రీడా మైదానం ఏర్పాటు కు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీ నుండి నాంపల్లి చార్మినార్ హైదరాబాద్ వైపు బస్సులు సౌకర్యం లేదని కాలనీవాసులు తెలపడంతో నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. కాలనీలో రూ 8 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పాఠశాల భవన నిర్మాణానికి వి ఎస్ టి కంపెనీ ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈనెల 10 నుంచి సన్నబియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ,పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేస్తామని దీనికోసం తమ హౌసింగ్ శాఖకు చెందిన భవనాన్ని పోలీసు శాఖకు ఇస్తామని పేర్కొన్నారు . ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను మంత్రి అభినందించారు. వారం రోజులలో కాలనీలో పోలీసు పోస్టు ఏర్పాటు అయ్యేలా



చర్యలు తీసుకోవడంతో పాటు పనిచేయని సీసీ కెమెరాలు వెంటనే మనుమతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నదని అన్నారు. ప్రత్యేక కమ్యూనిటీలకు చెందిన కుటుంబాలకు చెందిన సుమారు లక్ష మంది ప్రజలు కాలనీలో నివాసం ఉంటున్నారని కాలనీలో నివాసం ఉండే వారికి విద్య వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. మీ ఇంటి ముంగిట్లోనే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు . సంక్రాతి కి కాలనీలో ఆరు పడకగదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. తొందరపడి లబ్ధిదారులు ఇల్లు అమ్ముకోవద్దు : గౌతమ్ గృహ నిర్మాణ శాఖ ఎండి. టు బి ఎస్ కే కాలనీలో ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు తొందరపడి తమ ఇండ్లను అమ్ముకోవద్దని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ అన్నారు. తొందరపడి లబ్ధిదారులు తక్కువ ధరకు తమ ఇండ్లను అమ్ముకుంటే భవిష్యత్తులో ఈ కాలనీ అభివృద్ధి చెందుతుందన్నారు. కాలనీలో ప్రభుత్వపరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి వెనుకడుగు వేయడం లేదన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీస్ లు నడపడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి తెలిపారు. ఈ కాలనీలో లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఇల్లు బహిరంగ మార్కెట్లో 40 లక్షల పెట్టిన దొరకదని ఈ సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఎండి తెలిపారు. కాలనీ అభివృద్ధికి ప్రతిష్ట ప్రణాళికతో ముందుకు



వెళ్తున్నాం : పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్. కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడానికి పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర మంత్రులు సహకారంతో కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ రూపురేఖలే మారిపోతాయన్నారు. కార్పొరేట్ కంపెనీలు అందించే సిఎస్ఆర్ నిధులు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో కాలనీలో ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కాలనీలో ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యా వైద్య సౌకర్యాల మెరుగులో భాగంగా 60 గదులతో ఉన్నత పాఠశాల నిర్మాణం పనులు 28 కోట్లతో ప్రారంభించడంతో రూ. 8 కోట్లతో ప్రారంభించడంతోపాటుపాటు, డైనింగ్ హాల్ ఏర్పాటు, కాలనీలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, 24 గంటల పాటు సీసీ కెమెరాలు నియంత్రణ నీడలో కాలనీ ఉండేలా చర్యలు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాలకు సులువుగా వెళ్లి వచ్చేందుకు విలువ బస్సు సర్వీసులను నడిపేలా చర్యలు తీసుకోవడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు పోలీస్ అవుట్ పోస్ట్ లాంటి అన్ని వసతులు టు బిహెచ్కె కాలనీలో ఏర్పాటు అయ్యేలా ప్రతిష్ట ప్రణాళికతో కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు కలెక్టర్ తెలిపారు . అంతకుముందు తెల్లాపుర్ టు బి హెచ్ కే కాలనీ లో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ పి ప్రావీణ్య లతో కలిసి పరిశీలించారు . ఈకార్యక్రమం లో గృహ నిర్మాణ శాఖ అధికారులు , రెవెన్యూ అధికారులు ,సంబంధిత శాఖ అధికారులు ,ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు .

## రివాల్వర్ తో కాల్చుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య



**ప్రభాతసూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 3 :** సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో పనిచేసే కానిస్టేబుల్ కొరారి సందీప్ కుమార్ సోమవారం సాయంత్రం నాలుగున్నర గంటల ప్రాంతంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. మృతుడు సందీప్ సంగారెడ్డి సమీపంలోని మహబూబ్ సాగర్ చెరువు కట్ట వద్ద రివల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లా కల్హేర్ గ్రామానికి చెందిన సందీప్ 2024 కానిస్టేబుల్ బ్యాచ్ తొ ఉద్యోగంలో చేరి నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ దే ఘన విజయం

తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్



**కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రభాత సూర్య)** :జూబ్లీహిల్స్ ప్రజలంతా కాంగ్రెస్ ప్రజాపాలనను కోరుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు స్థానిక నాయకులతో కలిసి షేక్ పేట్ డివిజన్ వినాయక నగర్ లో సోమవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రెండేళ్లలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ...అన్ని వర్గాల ప్రజలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో గత కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ సారి జూబ్లీ హిల్స్ ప్రజలు కోరుకుంటున్నారని, అందుకే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించబోతున్నారని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 32 దరఖాస్తులు

:సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 3:** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 32 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి ,పెట్టి పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , డి.ఆర్.ఓ పద్మజ రాణి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష దీపోత్సవం



**పెబ్బేరు నవంబర్ 3 ప్రభాత సూర్య** కార్తీక మాసం సందర్భంగా ఆలయాలు ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. ముఖ్యంగా శివాలయాల్లో భక్తులు రోజూ అధికా సంఖ్యలో వెళ్లి తెల్లవారుజామునే తొలి దీపం పెడుతూ కాంతులు వెదజల్లుతున్నారు. కొన్ని ఆలయాల్లో తులసీ, ఉసిరి వృక్షాలకు, రావి, వేప చెట్లకు కల్యాణం జరిపిస్తున్నారు. కార్తీకమాసంలో చెట్లకు పెళ్లిల్లు చేస్తే ఇంట్లో సిరిసంపదలు నెలవవుతాయని నానుడి. అందులో భాగంగానే సోమవారం పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పట్టణ అధ్యక్షుడు దేవరశెట్టి మహేష్, మహిళా, యువజన సంఘాల ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం మహిళలు, పురుషులు పెద్ద ఎత్తున పాల్గొని కార్తీక దీపాన్ని వెలిగించారు. అనంతరం కమిటీ సభ్యులు శివ, పార్వతుల ఉత్సవ విగ్రహాలతో ఆలయం చుట్టూ పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు దాతలు దేవరశెట్టి బాలరాజు, కవిత దంపతులు అల్పాహారాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మర్రిగూడ తాసిల్దార్



**మర్రిగూడ నవంబర్ 3 ప్రభాత సూర్య** మర్రిగూడ మండల పరిధిలోని శివన్న గూడెం రైతు సేవ సహకార బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం శివన్న గూడెం, కోదాస్పల్లి లో మర్రిగూడ తాసిల్దార్ జె శ్రీనివాస్, చైర్మన్ బాల నరసింహం తో కలిసి వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతులు నాణ్యమైన వడ్లు తెచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధరలు పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో మధు, సుజాత, ఆర్ ఐ జహీరుద్దీన్, రైతులు రైతులు పాల్గొన్నారు

## స్పెషల్ లోకఅదలత్ ను వినియోగించుకోండి.

:సంగారెడ్డి జిల్లా జడ్జి భవాని చంద్ర

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 3:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర ఈరోజు న్యాయవాదులతో ఈ నేల 15 వ తేది నా స్పెషల్ లోకదలత్ సందర్భం గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు న్యాయమూర్తి మాట్లాడుతు,రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. మరియు న్యాయవాదులు అందరు సహకారం అందించి ఈ లోకదాలత్ నీ విజయవంతం చేయాలనీ, కక్షి దారులకు పెద్ద మొత్త లో



నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తేలిపారు. ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య , జూనియర్ సివిల్ జడ్జిలు శ్రీమతి.ఆర్. అనిత , శ్రీమతి కె. ధన లక్ష్మి , శ్రీమతి దుర్గా రాణి ,బార్ ప్రెసిడెంట్ శ్రీ.విష్ణు వర్ధన్ రెడ్డి ,సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## నకిలీ లేబుల్స్ తో వాటర్ బాటిల్స్ అమ్మకాలు



-వాటర్ బాటిల్స్ లేబుల్స్ స్వాధీనం..వ్యక్తిపై కేసు నమోదు..

**చౌటుప్పల్. నవంబర్ 03. ప్రభాత సూర్య :** నకిలీ లేబుల్స్ తో డ్రింకింగ్ వాటర్ బాటిల్స్ అమ్మకాలు జరుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన చౌటుప్పల్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. చౌటుప్పల్ మండల కేంద్రం తాళ్ల సింగారం గ్రామంలో ఇండ్ అను కంపెనీవారు వాళ్ల కంపెనీ లేబుల్స్ తో వాటర్ బాటిల్స్ తయారు చేయకుండా వివిధ రకాల హెూటల్ లేబుల్స్ తో వాటర్ బాటిల్స్ రవాణా చేస్తున్నారని సోమవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతంలో నమ్మదగిన సమాచారం రాగా చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్ ఆదేశాల మేరకు తాము వెంటనే సుమారు మధ్యాహ్నం 3:30 గంటల కు అక్కడి వెళ్లి అక్కడ ఉన్న వ్యక్తిని విచారించగా తాళ్ల సింగారం గ్రామానికి చెందిన తోటకూరి లోకేష్ ( 25)ఇండ్ డ్రింకింగ్ వాటర్ అమ్మడానికి లైసెన్స్ తీసుకొని అవి మాత్రమే కాకుండా ప్రభుత్వ రూల్స్ కి వ్యతిరేకంగా ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తూ వివిధ రకాల హెూటల్ పేర్లతో, లేబుల్స్ తో వాటర్ బాటిల్స్ అమ్ముతూ అక్రమ లాభర్జన పొందుతున్నట్లు లుగా గుర్తించినట్లు పోలీసులు . వెంటనే అక్కడ ఉన్న వివిధ రకాల హెూటల్స్ లేబుల్స్ 74 టీడీఎస్ మిషిన్స్ - 01, పి హెచ్ మిషన్ - 01, డిఫరెంట్ వాటర్ బాటిల్స్ 12 లను స్వాధీనం చేసుకొని, వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఫామ్ హౌజ్, రిసార్ట్స్ యజమానులు భాధ్యతగా వ్యవహరించాలి

-చౌటుప్పల్ సీఐ జి.మన్మధ కుమార్



**చౌటుప్పల్, నవంబర్ 03, ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ఫామ్ హౌస్‌లు, రిసార్ట్స్ యజమానులు అన్ని నియమ నిభందనలు పాటిస్తూ భాధ్యతగా వ్యవహరించాలని చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ తెలిపారు. ఇటీవల కాలంలో పలు చోట్ల అనుమతి లేకుండా రేవ్ పార్టీలు,అశ్లీలత, డిజే, మద్యం, తదితర ఇల్లీగల్ పార్టీలు, నిర్వాహణ జరగడం గురించి పలు సంఘటనలు వెలుగులోకి వస్తునందువల్ల చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ఫామ్ హౌస్‌లు,రిసార్ట్స్ యజమానులకు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని, పలు సూచనలను చేస్తూ నోటీసులను అందజేసినట్లు చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్ తెలిపారు. బాధ్యతగా వ్యవహరించని ఫామ్ హౌస్, రిసార్ట్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాటన్ మిల్లు ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మర్రిగూడ నవంబర్ 3 ప్రభాత సూర్య** మర్రిగూడ మండలం ఎర్రగండ్లపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ కాటన్ మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు రైతులు తీసుకొచ్చిన పత్తిని ఆమె పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇబ్బంది కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని సిసిఐ బయర్ నింజే, మిల్లు యాజమాన్యానికి ఆదేశించారు రైతుల వివరాలు క్రమం తప్పకుండా నమోదు చేయాలి సూచించారు ఆమె వెంట ఆర్డిఓ శ్రీదేవి, ఏ డి ఏ వేణుగోపాల్, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ పాండురంగారెడ్డి, ఎంపీడీవో మునయ్య, మాల్ మార్కెట్ కార్యదర్శి,, ఎస్సై కృష్ణారెడ్డి, ఏఈఓ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# టిప్పర్ టెర్రర్



రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో వికారాబాద్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయాలపాలయ్యారు. కంకర లోడ్‌తో వేగంగా వెళుతున్న టిప్పర్ వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును నేరుగా ఢీకొని, కుడిపక్క ఆరు సీట్లను నుజ్జు నుజ్జు చేసి, 55 టన్నుల కంకర లోడుతో బస్సుపై ఒరిగి పోయింది. పై నుంచి పోసినట్లుగా టన్నుల కొద్దీ కంకర మీద పడటంతో బస్సులో అనేక మంది అందులోనే సజీవ సమాధి అయ్యారు. టిప్పర్ డ్రైవర్ మితిమీరిన వేగం కారణంగానే ఈ ఘోర ప్రమాదం సంభవించింది. చేవెళ్లకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న మీర్జాగూడ గ్రామ శివారులో మూల మలుపు వద్ద గుంతను తప్పించేందుకు కుడివైపునకు వచ్చిన టిప్పర్ అనేక కుటుంబాల్లో విషాదానికి కారణమైంది. తాండూరు నుంచి సోమవారం తెల్లవారు జామున బయలు దేరి హైదరాబాద్‌కు వస్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు (టీఎస్ 34టీఏ 6354) వికారాబాద్‌ను దాటింది. మరోవైపు హైదరాబాద్ పటాన్‌చెరు సమీపంలోని ఇస్నాపూర్ నుంచి కంకర లోడ్‌తో టిప్పర్ వికారాబాద్ ప్రాంతానికి వస్తోంది. 40 టన్నుల కెపాసిటీ ఉన్న టిప్పర్‌కు 55 టన్నుల మేర బాడీకి మించి కంకరను పోశారు. దానికితోడు ప్రమాదానికి కాస్త ముందు టిప్పర్ పలు వాహనాలను వేగంగా దాటేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బస్సును ఢీకొనగానే టిప్పర్ వెనుక లోడ్ ఉన్నభాగం కంకరతో సహా ముక్కలైన బస్సు క్యాబిన్‌లోకి ఒరిగిపోయింది. క్యాబిన్ మొత్తం కంకర గుట్టగా మారిపోయింది. ప్రమాద తీవ్రతకు బస్సు కుడిభాగం మొత్తం ధ్వంసం కాగా, టిప్పర్ ముందు భాగం నుజ్జయింది. ఈ ఘటనలో బస్సులో డ్రైవర్ వెనుక భాగంలో ఉన్న ఆరు లైన్లలో సీట్లలో కూర్చున్న వారంతా దాదాపు చనిపోయారు. వీరి మీద టిప్పర్‌లోని కంకర అంతా కుప్పగా పడిపోవడంతో బస్సులోనే ప్రాణాలు వదిలారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సు 72 మంది ప్రయాణికులతో కిక్కిరిసి ఉంది. కొందరు సీట్లు లేక నిలుచొని ఉన్నారు.తెల్లవారుజాము కావడంతో ప్రయాణికుల్లో అనేక మంది నిద్రపోతున్నారు. 6:40 గంటల సమయంలో ఒక్కసారిగా బస్సు భారీ శబ్దంతో కుదుపునకు గురి కావడంతో ఎవరికీ ఏం జరిగిందో అర్థం కాలేదు. కళ్లు తెరిచి చూసే సమయానికి పక్క సీట్లలో ఉన్న వారు ఏమయ్యారో తెలియదు. బస్సు నిండా కంకర, దుమ్ము. అనేక మంది కంకర కింద పడి చనిపోగా, కొంతమంది అద్దాలు పగలగొట్టి బయటపడ్డారు. ఇంతలో బస్సు వెనుక నుంచి, ముందు నుంచి వాహనాల్లో వస్తున్న వారు, పొలాల వద్ద ఉన్న వారు పలువురిని రక్షించారు. డ్రైవర్‌తో కలిపి బస్సులో మొత్తం 18 మంది అక్కడికక్కడే చనిపోయారు. మరో 34 మంది గాయపడ్డారు. ప్రమాద ఘటనలో టిప్పర్ డ్రైవర్ కూడా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుల్లో 13 మంది మహిళలు, 40 రోజుల వయసుగల ఒక శిశువు ఉన్నారు. మృతుల్లో వికారాబాద్ జిల్లా వాసులు 15 మంది ఉండగా ఇద్దరు హైదరాబాద్, ఒకరు కర్ణాటక, మరొకరు మహారాష్ట్రకు చెందిన వారు ఉన్నారు. గాయపడిన వారిలో 14 మందిని చేవెళ్ల పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కాలేజీలో, 12 మందిని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. మరో 8 మందిని హైదరాబాద్‌కు తరలించారు. చేవెళ్ల ఆసుపత్రిలో క్షతగాత్రులకు వైద్య సేవలు అందించేందుకు గాంధీ ఆసుపత్రి నుంచి హుటాహుటిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీకాంత్ నేతృత్వంలో ముగ్గురు డాక్టర్లను పంపినట్లు గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి తెలిపారు.

**ఒక రోజు సెలవు కోసం వచ్చి**

ఒక్క రోజు సెలవు కోసం హైదరాబాద్ నుంచి సొంతూరుకు వచ్చిన అనేక మందిని టిప్పర్ రూపంలో మృత్యువు కాటేసింది. మరో గంటన్నరలో హైదరాబాద్ చేరుకోవాల్సిన వాళ్లు తనువు చాలించారు. బస్సులో 30 మందికి పైగా విద్యార్థులు, ఉద్యోగులే ఉన్నారు. హైదరాబాద్‌లో ఉంటూ సెలవులకు స్వగ్రామాలకు వస్తుంటారు. ఆదివారం సెలవు కావడంతో సొంత ఊర్లకు వచ్చారు. తిరిగి సోమవారం ఉదయమే హైదరాబాద్‌కు వచ్చి చదువులకు, విధులకు వెళతారు. అందుకే సోమవారం ఉదయం లేదా సెలవు మర్నాడు ఈ బస్సు రద్దీగా ఉంటుంది.

**హాహాకారాలు... ఆక్రందనలు**

ప్రమాదంలో గాయపడిన వారంతా బస్సు నుంచి బయటపడేందుకు హాహాకారాలు, ఆక్రందనలు చేశారు. రోడ్డుపై ఇతర వాహనాల్లో వస్తున్న వారితో పాటు పొలాల వద్ద ఉన్న వారు వచ్చి కొందరిని రక్షించారు. పోలీసులకు ఫోన్ చేసి జేసీబీ యంత్రాలు తెప్పించారు. బస్సును కొందరు తమ వద్ద ఉన్న ఆయుధాలతో అద్దాలు పగలకొట్టి ప్రయాణికులను కాపాడారు. ఏదో విధంగా కంకర తొలగించి కొందరిని గాయాలతో బయటకు తీసుకొచ్చారు. కంకర తొలగించే సమయంలో ఊపిరాడక చనిపోయిన వారి శవాలు ఒకొక్కటిగా బయటపడ్డాయి. సగం కంకరలో ఇరుక్కుపోయిన వారు కాపాడాలని కేకలు వేస్తుండడం అందరినీ కంటతడి పెట్టించింది. నడుంలోతు కంకరలో కూరుకుపోయిన తోల్కొట్ట సాంఘిక సంక్షేమ గురుకుల స్కూల్ టీచర్ జయసుధను స్థానికులు కాపాడారు. కేరెల్లికి చెందిన ఆమె వికారాబాద్‌లో బస్సు ఎక్కారు. ఆమెతో పాటు రావాల్సిన మరో నలుగురు టీచర్లు ఈ బస్సు మిస్ అయ్యారు. ఇలా ఆ నలుగురు కూడా ప్రాణాలు దక్కించుకున్నారు. క్షతగాత్రులే ఎక్కువగా ఉండటంతో మొదట ప్రమాద తీవ్రత తెలియలేదు. కంకర కింద శవాల గుట్ట బయటపడడంతో అధికారులు, స్థానికులు విస్తుపోయారు.

**అతి వేగమే ప్రమాదానికి కారణం**

టిప్పర్ అతి వేగం కారణంగానే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. టిప్పర్ వెనుక వస్తున్న వారు కూడా ఇదే విషయాన్ని అక్కడ చెప్పారు. బస్సు పరిమిత వేగంతోనే వస్తోందని, టిప్పర్ వాయువేగంతో వచ్చి మలుపు దగ్గర అదుపు తప్పి ఎదురుగా వస్తున్న బస్సును ఢీ కొట్టి దానిపై పడిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతుల సంఖ్య అధికంగా ఉండడానికి టిప్పర్‌లో అధిక లోడ్‌తో ఉన్న కంకరే కారణమని తేల్చారు. కంకర ప్రయాణికులపై కుప్పగా పడటమే ఎక్కువ ప్రాణ నష్టానికి కారణమైంది. దాదాపు ఎనిమిది మంది కంకర కింద కూరుకుపోయి ఊపిరాడక చనిపోయారని పోస్టుమార్టం చేసిన వైద్య సిబ్బంది ఒకరు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. వారి ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, దీన్ని బట్టి ఊపిరాడకే చనిపోయినట్లుగాభావిస్తున్నామని చెప్పారు. టిప్పర్ కంకర తీసుకుని ఉదయం 4:30 గంటలకు సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ నుంచి బయలుదేరింది. టిప్పర్‌లో 55 టన్నుల కంకర లోడ్ చేసినట్లు తెలిసింది. టిప్పర్ బాడీపైకి కంకర ఉండడంతో బస్సుపై టిప్పర్ పడగానే ఒకేసారి కుప్పగా కంకర బస్సుపై పడిపోయింది. బస్సులో ఉన్న అనేక మంది దానికింద పడి ఊపిరాడక నిమిషాల్లోనే ప్రాణాలు వదిలారు. క్షతగాత్రులను స్థానికులు, పోలీసులు అరగంటలోపే బయటకు తీసినప్పటికీ అప్పటికే కొందరు ప్రాణాలు విడిచారు.

**ప్రమాదానికి 45 నిమిషాలముందు మారిన డ్రైవర్లు**

ప్రమాదానికి దాదాపు 45 నిమిషాల ముందు వరకు యజమానే టిప్పర్‌ను నడిపినట్లు తెలిసింది. టిప్పర్ యజమాని లక్ష్మణ్‌ది మహబూబ్‌నగర్ జిల్లా బాలాపూర్. భార్య లచ్చిరామ్ నాయక్ పేరు మీద టిప్పర్ కొన్నాడు. అతని దగ్గర మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బీజేవాడి గ్రామానికి చెందిన ఆకాశ్ ధన్యా కామ్లే టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరూ కలిసి ఆదివారం రాత్రి నుంచి కంకరటిప్పర్ నడుపుతున్నారు. సోమవారం ఉదయం 4:30కి ఇస్నాపూర్‌లోని ఓ క్రషర్‌లో కంకర లోడ్ నింపుకున్న తర్వాత అక్కడి నుంచి శంకర్‌పల్లి వరకు లక్ష్మణ్ నడిపించాడు. తనకు నిద్ర రావడంతో డ్రైవింగ్ నుంచి తప్పుకొని ఆకాషకు డ్రైవింగ్ అప్పజెప్పాడు. ప్రమాద సమయంలో యజమాని నిద్రిస్తున్నట్లు సమాచారం. 45 నిమిషాల పాటు నడిపిన ఆకాశ్ మీర్జాగూడ మూల మలుపు దగ్గర ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. ఆకాశ్ మద్యం మత్తులో ఉన్నాడా? అనేది తేల్చేందుకు అతడి రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపించారు. బస్సు కండక్టర్ రాధ ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో తీవ్ర గాయపడిన లక్ష్మణ్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. మొదట వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్యం అందించారు. తలకు బలమైన గాయం కావడం, చెవుల్లో నుంచి రక్తం రావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. వెంట పోలీసులు కూడా వెళ్లారు. ప్రమాదానికి దారితీసిన కారణాల గురించి పోలీసులు టిప్పర్ యజమాని లక్ష్మణ్‌ను ఆరా తీసినట్లు తెలుస్తోంది.

**19 మంది ప్రాణాలు తీసిన గుంత?**

ఘోర ఘటనకు మూలమలుపు మీద ఉన్న గుంతే కారణమని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. చేవెళ్ల నుంచి వికారాబాద్ వైపు వెళ్లే రోడ్డుకు ఎడమవైపు గుంత ఉంది. టిప్పర్ డ్రైవర్ మలుపులో ఉన్న గుంతను చివరిక్షణంలో గుర్తించి వాహనాన్ని కాస్త కుడివైపు తిప్పాడు. ఈ క్రమంలో ఓవర్‌లోడ్‌తో ఉన్న టిప్పర్ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొంది. తమవైపు దూసుకు వస్తున్న లారీ నుంచి తప్పించుకునేందుకు బస్సు డ్రైవర్‌కు ఎలాంటి మార్గం అక్కడ లేదు. అప్పటికే రోడ్డు చివరలో వెళుతోంది. కొన్నాళ్లుగా గుంత అలానే ఉంది. మరమ్మతులు చేసి ఉంటే ఈ ఘోరం జరిగి ఉండేది కాదు. మలుపులోని గుంత ఇంత మంది ప్రాణాలు పోవడానికి కారణమైంది. మూలమలుపు, ఇరుకు రోడ్డు, రోడ్డుపై ఉన్న గుంతలతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు కూడా ఇదే భావిస్తున్నారు.

**ట్రాఫిక్ జామ్**

చేవెళ్ల ప్రమాదంతో వికారాబాద్–హైదరాబాద్ మధ్య ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. ఇరువైపులా దాదాపు 8 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దాంతో పోలీసులు వికారాబాద్ వెళ్లే వాహనాలను శంకర్‌పల్లి మీదుగా మళ్లించారు. వికారాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలను ఎన్కేపల్లి మీదుగా మళ్లించారు. సంఘటన స్థలానికి అదనపు డీజీ మహేశ్ భగవత్ సహా పలువురు ఉన్నతాధికారులు వచ్చారు.

# ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

అవుట్‌లెట్ టన్నెల్ నుంచి హెలిబోర్న్ ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ సర్వేను సీఎం రేవంత్ ప్రారంభించారు. జాతీయ భూచిత్రిక పరిశోధనా సంస్థ (ఎన్జీఆర్ఐ) నిపుణుల ఆధ్వర్యంలో హెలికాప్టర్ ద్వారా చేపట్టిన సర్వేను పర్యవేక్షించిన అనంతరం సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు. రూ. 4,600 కోట్ల అంచనా వ్యయంలోనే సర్వే పనులతోపాటు ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు.

**కాంగ్రెస్‌కు పేరొస్తదనే ఎస్ఎల్‌బీసీ మూలకు..**

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 20 ఏళ్లయినా ఇప్పటివరకు పూర్తి కాలేదని సీఎం రేవంత్ చెప్పారు. 2004లో వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో జలయజ్ఞం పేరిట ప్రాజెక్టు పురోగతిలోకి వచ్చినా ఆయన మరణం తర్వాత పనులు ఆగిపోయాయన్నారు. 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం 30 కి.మీ. మేర సొరంగ నిర్మాణం పూర్తి చేస్తే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 10 కి.మీ. కూడా పూర్తి చేయలేదని రేవంత్ విమర్శించారు. ఏడాదికో కి.మీ. చొప్పున పూర్తిచేసినా ఇప్పటికే ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు. కాంగ్రెస్‌కు పేరొస్తదని.. కమీషన్లు రావనే దురుద్దేశంతోనే కేసీఆర్ ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ పాలనలో రూ. 1.80 లక్షల కోట్లు ఖర్చు చేశారని, అందులో రూ.1.03 లక్షల కోట్లను కాంట్రాక్టర్ల టెండర్లకే వెచ్చించారన్నారు. అయినా ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తిచేయలేదని మండిపడ్డారు. కృష్ణాలో రాష్ట్రానికి 299 టీఎంసీలే చాలని కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలు చేశారని సీఎం రేవంత్ ఆరోపించారు. దీంతో తెలంగాణకు నీటి వాటాపై అడిగేందుకు అవకాశం లేదని ఏపీ వాదిస్తే తాము సుప్రీంకోర్టు, ట్రిబ్యునళ్లలో వాదనలు వినిపిస్తున్నామని చెప్పారు.



**ఇప్పుడు కాకపోతే ఇంకెప్పటికీ పూర్తవదు..**

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ అన్నారు. ముఖ్యమంత్రిగా తాను ఉమ్మడి పాలమూరు జిల్లాకు, మంత్రి ఉత్తమ్ నల్లగొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తుండటం వల్ల ఈ ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కాకపోతే భవిష్యత్తులో ఇంకెప్పుడూ ఈ ప్రాజెక్టు పూర్తికాదన్నారు. తక్కువ ఖర్చుతోనే రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించే ప్రాజెక్టు మరెక్కడా లేదన్నారు. ఈ ప్రాజెక్టుతో నల్లగొండ జిల్లాలోని 30 లక్షల మంది ప్రజలకు శాశ్వత పరిష్కారంతో 3 లక్షల ఎకరాలకు 3 టీఎంసీల నీరు అందుతుందన్నారు.

**తక్కువ ఖర్చుతో గొప్ప ప్రాజెక్టు: మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి**

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు అతితక్కువ ఖర్చుతో చేపట్టిన గొప్ప ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సొరంగ తవ్వకం పూర్తికి సైన్యం, జాతీయ సంస్థల సేవలనూ వినియోగించుకుంటున్నట్లు చెప్పారు. ఇందుకోసం సైన్యానికి చెందిన సొరంగ నిపుణులు కల్నల్ పరీక్షిత్ మెహ్రా, హర్‌పాల్‌సింగ్‌లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా డెప్యుటేషన్‌లో కేటాయించామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం చొరవ తీసుకుని ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తుండటం తమ అదృష్టమన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణం కోసం టీబీఎం పరికరాలు, బేరింగ్ తెప్పించేందుకు తాను అమెరికా వెళ్లానని చెప్పారు. కార్యక్రమంలో ఎన్జీఆర్ఐ డైరెక్టర్ ప్రకాశ్‌కుమార్, చీఫ్ సైంటిస్ట్ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, బాలునాయక్, సీఈలు విజయ్‌భాస్కర్‌రెడ్డి, అనిల్‌కుమార్, తదితరులు హాజరయ్యారు.

## ఒక్క చాన్సిస్తేనే రాష్ట్రం భ్రష్టుపట్టింది

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డికి రెండేళ్ల కింద ఒక్క ఛాన్సిచ్చినందుకే కదా ఏ ఒక్క పథకమూ అమలు కాకుండాపోయిందని ఎద్దేవా చేశారు.
ఒక్క ఛాన్సిచ్చినందుకే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఒక్క ఛాన్స్ అడుగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయకుండా ఏ ఒక్కరినీ వదిలిపెట్టలేదని ధ్వజమెత్తారు. ఏ ఒక్క మాటా నిలబెట్టుకోలేదని, నంబర్‌వన్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రానికి అట్టర్‌ఫ్లాప్ అనే పేరొచ్చిందని మండిపడ్డారు. 700 మంది రైతులు చనిపోయే దుస్థితి ఏర్పడిందని, కౌలురైతులు, రైతు కూలీలను కూడా మోసగించారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌కు, రేవంత్‌రెడ్డికి మరో ఛాన్సివ్వొద్దని పిలుపునిచ్చారు. హింస, అరాచకత్వంతో రెచ్చిపోతున్న కాంగ్రెస్ రౌడీయిజానికి జూబ్లీహిల్స్ నుంచే చరమగీతం పాడాలన్నారు.

**గల్లాపట్టి అమలు చేయిస్తాం**

బీఆర్ఎస్‌ను గెలిపిస్తే కాంగ్రెస్ గల్లా పట్టి సంక్షేమ పథకాలు అమలు చేయిస్తామని కేటీఆర్ హామీనిచ్చారు. తమను మోసగించినందుకు నిరుద్యోగులు పోటీచేస్తే వారిపై దాడులు చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని లూటిఫికేషన్ చేయడం తప్ప నిరుద్యోగులకు నోటిఫికేషన్లు రాలేదన్నారు. మీఠా మాటలు చెప్పిన రాహుల్‌గాంధీ పత్తాలేడని విమర్శించారు. 'ప్రజలు తలచుకుంటే హిట్లర్ వంటి వాళ్లేపోయారు. నువ్వెంత'అని సీఎంను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అభివృద్ధి పనులకు ప్రభుత్వం పైసలివ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. అందుకే ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వంద కోట్లు కావాలని ప్రపంచబ్యాంకుకు దరఖాస్తు చేసుకున్నారన్నారు.

**కేసీఆర్ నాయకత్వాన్ని కోరుతున్నారు**

కులాలు, మతాలకతీతంగా అందరూ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుతున్నారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్, రేవంత్ పాలనను పోలుస్తూ కొన్ని ఉర్దూ కవితలతో ప్రజల్లో ఉత్సాహం రేకెత్తించారు. పథకాలు అమలు చేయని తీరు, హైడ్రా బాధితుల కడగండ్లు టీవీల ద్వారా ప్రదర్శించి చూపారు. 'రేపు మీ బోరబండకి బుల్డోజర్ రాకుండా ఉండాలంటే కారునే గెలిపించాలి. మీకు అండగా బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామ'ని అన్నారు. పార్టీ మారలేదని టార్చర్ చేసి తమ ఇల్లు కూల్చారని ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ నాయకుడు సర్దార్ భార్య యాస్మిన్ కేటీఆర్ దృష్టికి తెచ్చారు.

## ఓట్లు చీలి బీజేపీయే కింగ్




హైదరాబాద్/ఎర్రగడ్డ/హైదరాబాద్

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో త్రిముఖ పోరులో వివిధ వర్గాల ఓట్లు చీలి బీజేపీ 'కింగ్' అవుతుందని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఓటమి భయంతోనే గత ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్‌కు ఈసారి టికెట్ ఇవ్వలేదన్నారు. అయితే ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా గెలుస్తామన్న ఆశలో ఉందని విమర్శించారు. రెండేళ్లుగా ప్రజల మధ్యకు రాని కేసీఆర్ మళ్లీ సీఎం ఎలా అవుతారని, ఈ విషయంలో కేటీఆర్ పగటికలలు కంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఓటు అడిగే ముందు కేసీఆర్ రెండు గంటల పాటు జూబ్లీ హిల్స్‌లో పాదయాత్ర చేసి, బీఆర్ఎస్ హయాంలో అక్కడ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో, జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో మెగాస్టార్ చిరంజీవి ప్రచారం చేస్తారా? అన్న ప్రశ్నకు కిషన్ రెడ్డి స్పందిస్తూ ఆయన ప్రధాని మోదీ అభిమాని అని అన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికపై ఒక సంస్థ నిర్వహించిన సర్వేపై ఆయన స్పందిస్తూ ఆ సర్వేను బాత్‌రూంలో నిర్వహించారా? బెడ్‌రూంలో నిర్వహించారా? అని మండిపడ్డారు. తామంతా సమష్టిగానే ప్రచారం చేస్తున్నామని, స్థానిక ఎంపీగా, తనకు కూడా పార్టీయే ప్రచార కార్యక్రమాలను నిర్దేశిస్తోందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెసదేనని అన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లు అమలు చేస్తే అన్ని స్థానాల్లోనూ ఎంఐఎం పోటీ చేయడం ఖాయం. సీఎం రేవంత్‌కు ధైర్యముంటే బీసీలకు కేటాయించిన స్థానాల్లో కూడా ఎంఐఎం పోటీ చేయబోదని ప్రకటించాల'ని సవాల్ చేశారు. బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఢిల్లీలో ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. మజ్లిసను పెంచి పోషించిన బీఆర్ఎస్, కాంగ్రెసకు బుద్ధి చెప్పాలన్నారు. మజ్లిస్ ఆగడాలతో ఎంతో మంది బస్తీలు ఖాళీ చేస్తున్నారని, అలాంటి పరిస్థితి జూబ్లీ హిల్స్‌కు రాకూడదంటే బీజేపీకి ఓటేయాలని కోరారు. మజ్లిస్ నుంచి హైదరాబాద్‌ను రక్షించుకోవాలన్నారు. రెండు, మూడు వేలకు ఓట్లు అమ్ముకోవద్దని, మన పిల్లల భవిష్యత్తు, బస్తీలు, జూబ్లీ హిల్స్‌ను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెసకు ఓటేస్తే మీ విలువైన ఓటు వృథా అయినట్లేనన్నారు. మెట్రోను తాను అడ్డుకుంటున్నట్లు తప్పుడుప్రచారం చేయడం కాంగ్రెస్ మంత్రులకు రివాజుగా మారిందని విమర్శించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో బీజేపీ ఇంప్లీడ్ అయిందని చెప్పారు.

## అవినీతి సొమ్ముతో గెలిచేందుకు బీఆర్ఎస్ యత్నం

బోరబండ



కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి సొమ్ముతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి రహ్మత్‌నగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడి సంపాదించిన రూ.లక్ష కోట్లను బీఆర్ఎస్ ఇప్పుడు రాజకీయాల్లో ఉపయోగిస్తోందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు చేస్తున్న పన్నాగాలు ఎట్టి పరిస్థితుల్లో సఫలం కావని స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి బీఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. ఈ మూడేళ్లే కాకుండా మరో ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమి చేసిందో ఓటర్లు గమనించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఇంతవరకు గ్రామీణ ప్రజలపై దృష్టి సారించామని, ఇకపై పట్టణ పేదలకు ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఎస్పీఆర్ హిల్స్‌లో మంత్రి పొంగులేటి సమక్షం లో 200మంది యువకులు, కార్మిక నగర్‌లో ఆటో యూనియన్ అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో 200 మం ది ఆటో డ్రైవర్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరారు.

# “ప్రతి రోజు వేదనే”

చాలామంది దృష్టిలో అతను “ప్రపంచంలోనే అత్యంత అదృష్టవంతుడు”. కానీ 40 ఏళ్ల విశ్వాస్ కుమార్ రమేశ్ కు మాత్రం ఆ అదృష్టమే ఒక శాపంగా మారింది. 260 మందిని బలిగొన్న ఘోర విమాన ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి అతనే. ఆ ఘటనలో బతకడం ఒక అద్భుతమే అయినా, ఆ జ్ఞాపకాలతో జీవించడం మాత్రం నరకంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం (బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్) టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. సమీపంలోని బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనాన్ని ఢీకొనడంతో ఈ ఘోరం జరిగింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 241 మంది, కింద ఉన్న మరో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ దగ్గర 11 సీటులో కూర్చున్న విశ్వాస్ కుమార్ రమేశ్ మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. అదే విమానంలో ప్రయాణిస్తున్న ఆయన తమ్ముడు అజయ్ ఈ దుర్ఘటనలో మరణించారు. “ఆ ప్రమాదంలో బతికింది నేను ఒక్కడినే. ఇప్పటికీ దీన్ని నమ్మలేకపోతున్నాను. ఇది నిజంగా ఒక అద్భుతం. కానీ



నా సోదరుడిని కోల్పోయాను. అతడు నాకు వెన్నెముక లాంటివాడు. గడిచిన కొన్నేళ్లుగా నాకు అండగా నిలిచాడు,” అని భారత సంతతికి చెందిన బ్రిటిష్ జాతీయుడైన రమేశ్ బీబీసీతో మాట్లాడుతూ ఆవేదన చెందారు. టేకాఫ్ అయిన వెంటనే రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికలో పేర్కొంది.
ప్రమాదం జరిగినప్పుడు పెద్ద శబ్దం వినిపించిందని, విమానం మంటల గోళంలా మారి హాస్టల్ భవనంపై పడిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే, ఒంటినిండా మసితో, దిగ్భ్రాంతిలో రమేశ్ నడుచుకుంటూ రావడం అక్కడి వీడియోలలో రికార్డయింది. ప్రమాదం జరిగిన మరుసటి రోజే ప్రధాని నరేంద్ర మోదీ ఆసుపత్రిలో రమేష్‌ను పరామర్శించారు. తాను ఎలా బతికానో కూడా తెలియదని అప్పుడు ప్రధానికి చెప్పినట్లు రమేశ్ గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం లీసెస్టర్‌లోని తన ఇంట్లో ఉంటున్న రమేశ్, ఆనాటి భయంకర జ్ఞాపకాలతో మానసిక క్షోభ అనుభవిస్తున్నట్లు తెలిపారు. “ఇప్పుడు నేను ఒంటరినయ్యాను. నా గదిలో ఒంటరిగా కూర్చుంటున్నాను. నా భార్యతో, కొడుకుతో కూడా మాట్లాడటం లేదు. మా అమ్మ నాలుగు నెలలుగా ఇంటి గుమ్మం వద్దే మౌనంగా కూర్చుంటోంది. ఆ ఘటన గురించి ఎవరితోనూ మాట్లాడలేకపోతున్నాను. రాత్రంతా అవే ఆలోచనలు, మానసికంగా కుంగిపోతున్నాను,” అని బీబీసీకి వివరించారు. రమేశ్ పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్‌తో బాధపడుతున్నారని, సరిగ్గా నడవలేకపోతున్నారని ఆయన శ్రేయోభిలాషులు తెలిపారు. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా మధ్యంతర పరిహారంగా రూ. 22 లక్షలు (21,500 పౌండ్లు) అందించిందని, అయితే ఈ మొత్తం ఏమాత్రం సరిపోదని వారు అంటున్నారు.

# భారత పుత్రికలు చరిత్ర సృష్టించారు

న్యూఢిల్లీ

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌ని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. ప్రైవేట్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా వాతావరణం కల్పించేందుకు రూ.లక్ష కోట్ల నిధిని ఉపయోగించనున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ఐసీసీ వన్డే వరల్డ్ కప్ సాధించిన భారత జట్టును, బాహుబలి రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపిన భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోను ఆయన అభినందించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం సైన్స్‌కు సంబంధించిందని.. కానీ తొలుత క్రికెట్‌లో భారత్ సాధించిన అద్భుతమైన విజయం గురించి మాట్లాడుతున్నా నన్నారు. భారత మొత్తం తమ జట్టు సాధించిన విషయంతో సంతోషంగా ఉందని.. మహిళల జట్టు తొలి ప్రపంచకప్‌ని సాధించిందని.. ఇందుకు తాను మహిళా జట్టును హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాన్నారు. విజయాన్ని చూసి గర్విస్తు న్నానని.. ఈ విజయం దేశంలోని కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.ఆ తర్వాత భారీ ఉపగ్రహాన్ని అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించినం దుకు ఇస్రోను అభినందించారు. నిన్న భారత్ శాస్త్ర సాంకేతిక రంగంలో జెండా ఎగుర వేసిందని.. శాస్త్రవేత్తలు అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగిం చారన్నారు. ఈ మిషన్, ఇస్రోతో సంబంధం ఉ?న శాస్త్రవేత్తలందరినీ తాను అభినందిస్తున్నానన్నారు. రూ.లక్ష కోట్ల నిధి ప్రైవేట్‌రంగంలో పరిశోధనలను ప్రోత్సహిస్తుం దన్నారు. ఈ రోజు శాస్త్ర సాంకేతిక ప్రపంచంలో కూడా గొప్పరోజని.. 21వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు కలిసి కొత్తతరం శాస్త్ర సాంకేతిక రంగాలకు



మార్గదర్శకత్వం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధన అభివృద్ధి ఆవిష్కరణ పథకాన్ని ప్రారంభించామని.. దానికి రూ.లక్ష కోట్ల నిధిని కేటాయించామన్నారు.‘రూ.లక్ష కోట్లు మోదీ వద్దే ఉంటుందని మీరు అనుకోవచ్చు. అందుకే మీరు చప్పట్లు కొట్టడం లేదు. ఈ లక్ష కోట్లు మీ కోసం (శాస్త్రవేత్తలు). ఇది మీ సామర్థ్యాలను పెంపొందించడానికి. ఇది మీ కోసం కొత్త అవకాశాలను తెరవడానికి. ప్రైవేట్ రంగంలో కూడా పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడమే మా ప్రయత్నం’ అని పేర్కొన్నారు. భారతదేశం హై రిస్క్, అధిక ప్రభావ పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు ఇస్తోందని ప్రధాని తెలిపారు. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సైన్స్ అండ్ టెక్నాలజీకి శక్తి కేంద్రంగా ఎదగడానికి ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో ఆధునిక ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి తమ ప్రభుత్వం గణనీయమైన సంస్కరణలను చేపట్టిందన్నారు.ఒక దశాబ్దంలో పరిశోధన వ్యయం రెట్టింపు అయ్యిందని.. మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ, సముపార్జన విధానంలో గణనీయమైన సంస్కరణలు చేసిందని చెప్పారు.ఇది భారత్ ఆవిష్కరణ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, వృద్ధి-అభివృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించడానికి ప్రభుత్వం అనుసంధాన్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను స్థాపించిందని తెలిపారు. దశాబ్దం కిందట భారత్‌లో మహిళలు దాఖలు చేసే పేటెంట్ల సంఖ్య ఏటా వంద కంటే తక్కువగా ఉండేదని.. ప్రస్తుతం ఈ సంఖ్య 5వేలకు పెరిగిందన్నారు. భారత్‌లో ్రాఇఓ విద్యను అభ్యసిస్తున్న వారిలో 43శాతం మంది మహిళలు ఉన్నారని.. ఇది ప్రపంచ సగటు కంటే చాలా ఎక్కువ అని ప్రధాని వివరించారు.

**దేశ మహిళల్లో ఆత్మవిశ్వాసానికి చిహ్నం**

క్రికెట్‌లో భారత పుత్రికలు చరిత్ర సృష్టించారని ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ విజయం దేశ మహిళల్లో ఆత్మవిశ్వాసానికి చిహ్నమని అభివర్ణించారు. భారత మహిళా జట్టు తొలిసారి వన్డే ప్రపంచకప్ విజేతగా నిల వడంపై ఈ విధంగా స్పందించారు. బిహార్‌లోని సహర్సాలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడు తూ.. ఎన్డీయే అంటే వికాసమని, మహాగఠ్ బంధన్ అంటే వినాశనమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడేలా తొలిసారి ఓటువేసే వారు తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. “నేను విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు అక్కడి నేతలకు మఖానా బాక్సలను కానుకగా అందజేశాను. ఇది బిహార్ కార్మికుల శ్రమకు నిదర్శనమని చెప్పాను. అలాగే కోసి నది వరదల ప్రభావాన్ని తగ్గించేలా శాశ్వత పరిష్కారం కోసం మేం కృషి చేస్తున్నాం” అని మోదీ అన్నారు. ఆర్జేడీ ‘జంగల్ రాజ్’లో పోలీసులు కూడా సురక్షితంగా లేరని, చట్టాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకున్న డీఎస్పీ సత్యపాల్‌సింగ్‌ను హత్య చేశారని విమర్శించారు.

## పరిస్థితి దిగజారినప్పుడు కాదు

# ముందుగానే సిద్ధం కావాలి

ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా అఫిడవిట్ దాఖలు చేయాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ని ఆదేశించింది. కాలుష్యాన్ని అరికట్టేందుకు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని కమిషన్‌ను ప్రశ్నించింది. పరిస్థితి మరింత దిగజారినప్పుడు మాత్రమే అధికారులు చర్యలు తీసుకోకూడదని.. అంతకు ముందు సిద్ధం కావాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. విచారణ సందర్భంగా కోర్టుకు అమికస్ క్యూరీగా సహాయం చేస్తున్న సీనియర్ న్యాయవాది అపరాజిత సింగ్ దీపావళి తర్వాత ఢిల్లీలోని అనేక వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు పని చేయడం లేదంటూ కోర్టుకు తెలిపారు.
37 స్టేషన్లలో తొమ్మిది మాత్రమే నిరంతరాయంగా పని చేస్తున్నాయని.. ఈ కేంద్రాలు సరిగా పని చేయకపోతే గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ ను ఎప్పుడు అమలు చేయాలో నిర్ణయించడం కష్టమవుతుందని అపరాజిత సింగ్ తెలిపారు. పరిస్థితి క్లిష్ట స్థాయికి చేరుకోకుండా నిరోధానికి కమిషన్ ఏం చర్యలు తీసుకుందో చెప్పాలని.. ఇప్పటికే తీసుకున్న, ప్రతిపాదిన చర్యలను వివరించే వివరణాత్మక అఫిడవిట్‌ను దాఖలు చేయాలని కమిషన్‌ను ఆదేశించింది. ఏజెన్సీలు ‘ప్రతిస్పందించడానికి బదులు’గా.. ‘ముందుగానే సిద్ధం’ కావాలని స్పష్టం చేసింది. కాలుష్య డేటాను పర్యవేక్షించే బాధ్యత కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డుదేనని కమిషన్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. అన్ని ఏజెన్సీలు త్వరలో తమ నివేదికలను సమర్పిస్తాయని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి కోర్టుకు హామీ ఇచ్చారు. కాలుష్యం పెరిగినప్పుడు ఏజెన్సీలు చర్యలు తీసుకోవడమే కాకుండా.. దాన్ని నివారించడానికి



సకాలంలో చర్యలు తీసుకోవాలని గతంలో ఆదేశించినట్లుగా కోర్టు గుర్తు చేసింది. అయితే, అక్టోబర్ 15న దీపావళి సందర్భంగా ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో పరిమిత స్థాయిలో గ్రీన్ క్రాకర్స్ అమ్మకాలు, వినియోగానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. సాంప్రదాయ ఉత్సవాలు, పర్యావరణ సమస్యల మధ్య సమతుల్యత అవసరమని కోర్టు పేర్కొంది. గ్రీన్ క్రాకర్స్ అక్టోబర్ 18 నుంచి 20 మధ్య మాత్రమే విక్రయించవచ్చని.. నిర్దిష్ట సమయాల్లో మాత్రమే కాల్చేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మినహాయింపును టెస్ట్ కేసు ప్రాతిపదికన ఇస్తున్నట్లు కోర్టు పేర్కొంది. అలాగే, అక్టోబర్ 14 నుంచి 25 వరకు గాలి నాణ్యతను పర్యవేక్షించి.. రోజువారీ నివేదికలను సమర్పిం చాలని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులను కోర్టు ఆదేశించింది.

## 9 రాష్ట్రాలు, 3 యూటీల్లో నేటి నుంచే సర్




న్యూఢిల్లీ/చెన్నై

దేశవ్యాప్తంగా ఓటరు సమగ్ర సవరణ(సర్) ప్రక్రియకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) మంగళవారం నుంచి శ్రీకారం చుట్టనుంది. 9 రాష్ట్రాలు, 3యూటీల్లో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి ఏడో తేదీ వరకు కొనసాగే ఈ ప్రక్రియలో 51 కోట్ల మంది ఓటర్లు పాలుపంచుకోనున్నారు. ఈ రెండో దశ ‘సర్’ ప్రక్రియ కిందకు వచ్చే యూటీలు, రాష్ట్రాలు ఏవనేది ఈసీ వర్గాలు వెల్లడించాయి. అండమాన్ అండ్ నికోబార్, లక్షద్వీప్, పాండిచ్చేరి యూటీ జాబితాలో, ఛత్తీసగఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లు రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి. సర్ ప్రక్రియ అనేక దశల్లో కొనసాగనుంది. ఎన్యుమరేషన్ ప్రక్రియ మంగళవారం మొదలై డిసెంబరు 4వ తేదీ వరకు కొనసాగుతుంది. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను డిసెంబరు 9వ తేదీన, తుది జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న ఈసీ విడుదల చేస్తుంది. స్వాతంత్ర్య భారతంలో ‘సర్’ ప్రక్రియను ఈసీ చేపట్టడం ఇది తొమ్మిదోసారి. చివరిగా 2002-04 మధ్య చేపట్టింది. మరోవైపు, తమిళనాడులో ‘సర్’ ప్రక్రియను అడ్డుకోవాలంటూ అధికార డీఎంకే సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు ఆ పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి ఆర్ఎస్ భారతి సోమవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమిళనాట ఆరుమాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పరిస్థితుల్లో అత్యవసరంగా సర్ ప్రక్రియను చేపట్టడం ప్రజాప్రాతిని?ధ్య చట్టానికి వ్యతిరేకమని ఆ పిటిషన్‌లో భారతి తెలిపారు.

**పారదర్శకంగా ‘సర్’: ఈసీ**

‘సర్’ ప్రక్రియను పారదర్శకంగా చేపడతామని, ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఈసీ మద్రాస్ హైకోర్టుకు నివేదించింది. మృతులు, నివాసం మారినవారు, అర్హతలేనివారు, రెండు ప్రాంతాల్లో ఓటుహక్కు కలిగిన వారి పేర్లను తొలగించేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలంటూ టీ నగర్‌కు చెందిన అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, తాంబరం అన్నాడీఎంకే న్యాయవాది వినాయగం వేర్వేరుగా దాఖలు చేసిన పిల్‌పై ఇటీవల విచారణ చేపట్టిన హైకోర్టు.. ఈసీని వివరణ అడిగిన విషయం తెలిసిందే. భారత ఎన్నికలసంఘం తరఫున స్టాండింగ్ కౌన్సిల్ నిరంజన్ రాజగోపాలన్ హాజరయి దీనిపై వివరణ ఇచ్చారు.

## ట్రక్ బీభత్సం..

జైపూర్



రాజస్థాన్‌లో మరో ఘోర ప్రమాదం జరిగింది. సోమవారం రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ప్రయాణిస్తున్న వాహనాలపై డంపర్ ట్రక్ దూసుకెళ్లింది. ఐదుకిలోమీటర్ల మేర వాహనాలను ఢీకొట్టుకుంటూ వెళ్లింది.
ఈ ప్రమాదంలో 19 మందికి పైగా మృతి చెందారు. యాభై మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. 17కు పైగా వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. జైపూర్ నగరంలోని హర్మదా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ డంపర్ ట్రక్ బీభత్సం సృష్టించింది. అతి వేగంతో వచ్చిన డంపర్ ట్రక్ ముందుగా ఓ కారును ఢీకొట్టింది. ఆ తర్వాత పల్టీ కొడుతూ మరో రెండు వాహనాలపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కార్లు, బైకులు, పాదచారులు అన్నీ డంపర్ ట్రక్ కిందపడి నుజ్జునుజ్జ య్యాయి. అయినప్పటికీ ట్రక్ డ్రైవర్ వాహనం ఆపకుండా ముందుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంతో అప్రమత్తమైన స్థానికులు క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో డంపర్ డ్రైవర్ మద్యం సేవించినట్లు సమాచారం. ఐదు కిలోమీటర్ల మేర అతను వాహనాలను ఢీకొంటూ ముందుకు సాగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ‘డంపర్ ట్రక్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడు. రోడ్డుమీద వాహనాల్ని ఢీకొట్టుకుంటూ వెళ్లాడు. వాహనాలు ప్రమాదానికి గురవుతున్నా ఆపకుండా ముందుకు వెళ్లాడని ’ వారు పేర్కొన్నారు.

పోలీసుల దర్యాప్తు

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. డంపర్ డ్రైవర్ మద్యం సేవించాడా? లేక వాహనంలో బ్రేక్ ఫెయిల్యూర్ జరిగిందా? అనే కోణాల్లో పూర్తి స్థాయిలో దర్యాప్తు ప్రారంభించారు.

## రూ.3వేల కోట్లు కొల్లగొట్టారు

దిల్లీ

దేశవ్యాప్తంగా ఇటీవలి కాలంలో పెచ్చుమీరుతున్న ‘డిజిటల్ అరెస్టు’ మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొంది. డిజిటల్ అరెస్టు స్కామ్‌లపై కొద్దిరోజులుగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. “ఒక్క మనదేశంలోనే ఈ అరెస్టు బాధితుల నుంచి రూ.3వేల కోట్లు కొల్లగొట్టడం దిగ్భ్రాంతికరం. ఇప్పుడు వీటిని మనం తీవ్రంగా తీసుకోకపోతే.. ఈ నేరగాళ్లు పెచ్చుమీరిపోతారు. వీటికి అడ్డుకట్టవేసేలా కఠినచర్యలు తీసుకోవాలని నిశ్చయించుకున్నాం” అని సుప్రీంకోర్టు పేర్కొంది. “డిజిటల్ అరెస్ట్ సమస్య పెద్దస వాల్‌గా ఉంది. ఇతర దేశాల్లో ఎలాంటి పరిస్థితి ఉందో తెలియదు. సాంకేతిక, ఆర్థిక విభాగాలు ఎలా పనిచేస్తున్నాయో తెలియదు. ఆ విభాగాలు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది” అని హెచ్చరించింది. ఇలాంటి కేసుల్లో బాధితులు ఎక్కువగా వయోధికులే ఉండటం అత్యంత దయనీయమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానానికి వెల్లడించారు. అలాగే ఈ కేసుల్లో ఫిర్యాదులపై దర్యాప్తు చేసేందుకు కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక యూనిట్ ఉందని తెలిపిన మెహతా.. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు వివరాలు దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. ఈ మోసాలు దేశవ్యాప్తంగా చోటుచేసుకుం టున్న నేపథ్యంలో మొత్తం వ్యవహారంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని యోచిస్తున్నట్లు గత విచారణలో సుప్రీంకోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా విభిన్న రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లను కలిపి విస్తృతస్థాయిలో దర్యాప్తు జరిపే సాంకేతిక, సిబ్బందిపరమైన వనరులు సీబీఐకి ఉన్నాయా? అని కూడా ఆరా తీసింది. ఇందుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమాధానం ఇస్తూ ఇప్పటికే సీబీఐ ఇలాంటి మోసాలపై దర్యాప్తు చేస్తోందని చెప్పారు. కేంద్రహోంశాఖ పరిధిలోని సైబర్ క్రైమ్ డివిజన్ నుంచి ఇందుకు అవసరమైన సాంకేతిక సాయం అందుతున్నట్లు వివరించారు.

# బిజినెస్

## మరోసారి షాకిచ్చిన బంగారం, వెండి ధరలు

మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటారు. ఇక అందులోనూ మన దేశంలో గోల్డ్‌కి మరింత పాపులారిటీ ఎక్కువ. ఇక ఈ మధ్య కాలంలో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకరోజు రేట్లు తగ్గి కాస్త



ఊరటనిస్తుంటే మరో రోజు పెరిగి అమ్మో అనిపిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు రెండు రోజుల నుంచి కాస్త తగ్గుముఖం పట్టాయి. దీంతో పసిడి ప్రియులు కాస్త ఊపిరి పీల్చుకునే లోపే మళ్లీ బంగారం ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో నేడు బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. ఇక ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో నిన్న రూ.1,23,000 ఉన్న 24 క్యారెట్ల బంగారం ధర పై నేడు రూ.170 పెరిగి రూ. 1,23,170గా ఉంది. అలాగే నిన్న రూ.1,12,750 ఉన్న 22 క్యారెట్ల బంగారం ధర పై నేడు రూ.150 పెరిగి రూ.1,12,900 గా ఉంది. ఇక అటు వెండి ధర రూ.2000 పెరిగి కిలో రూ. 1,68,000గా ఉంది.

## విదేశీ మారకం నిల్వల్లో భారీ పతనం



భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో భారీ తగ్గుదల చోటు చేసుకుంది. అక్టోబర్ 24తో ముగిసిన వారంలో ఏకంగా 6.9 బిలియన్ డాలర్లు తగ్గి 695.355 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారంలో నమోదైన 702.28 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు సమీక్షా వారంలో 3.862 బిలియన్ డాలర్లు తగ్గి 566.548 బిలియన్లకు పరిమితమయినట్టు ఆర్బీఐ తెలిపింది. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. ఇటీవల డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఈ విలువ తగ్గింది. అదే సమయంలో బంగారం నిల్వలు 3.01 బిలియన్లు తగ్గి 105.536 బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) 58 మిలియన్లు తగ్గి 18.664 బిలియన్ డాలర్లకు తగ్గాయని వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు 6 మిలియన్ డాలర్లు పెరిగి 4.608 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. భారత విదేశీ మారకం నిల్వలు తగ్గితే ప్రధానంగా రూపాయిపై ఒత్తిడి పెరగనుంది.

# మైక్రోసాఫ్ట్‌లో ఐటీ ఉద్యోగుల నియామకాలు షురూ

ఐటీ, టెక్ రంగంలో లేఆఫ్స్ కారణంగా గత కొన్ని నెలలుగా ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్న సంగతి తెలిసిందే. ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో చెప్పలేని పరిస్థితులు. కరోనా మహమ్మారి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కారణాలతో ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజ సంస్థల్లో ఒకటైన మైక్రోసాఫ్ట్ సైతం భారీగానే ఉద్యోగులను తొలగించింది. ఆ కంపెనీలో కొత్తగా చేరాలంటో ఉద్యోగానికి గ్యారెంటీ లేదనే మాట స్థాయికి వచ్చింది. అయితే, ఇకపై అలా ఉండదు. ఐటీ, టెక్ రంగంలోని వారు ఎగిరి గంతేసే మాట చెప్పారు మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల . త్వరలోనే తమ కంపెనీ భారీగా నియామకాలు చేపట్టనుందని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో దూసుకెళ్లడమే లక్ష్యంగా మైక్రోసాఫ్ట్ అతి త్వరలో నియామకాలు మొదలుపెడుతుందని ఆ సంస్థ సీఈఓ సత్య నాదెళ్ల అన్నారు. ఇన్నాళ్లు వివిధ విభాగాల్లో లేఆఫ్స్ చేపట్టిన ఈ కంపెనీ ఇప్పుడు ఏఐని దృష్టిలో పెట్టుకుని నియామకాలు ప్రారంభిస్తుండడం గమనార్హం. బీజీ2 పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో కంపెనీ విస్తరణ ఆటోమేషన్ ఆధారంగానే మరింత స్మార్ట్‌గా, వ్యూహాత్మకంగా ఉంటుందన్నారు. ప్రస్తుత మార్పులను గతంలో ఫ్యాక్స్‌ల నుంచి ఇ-మెయిల్స్, స్ప్రెడ్ షీట్లకు మారిన విప్లవంతో ఆయన పోల్చారు. 'మా కంపెనీలో ఉద్యోగుల సంఖ్య పెంచబోతున్నాం. అయితే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శకానికి ముందు ఉన్నట్లుగా మాత్రం ఉండదు.




అంటే వచ్చే నియామకాలు ఏఐ ప్రభావాన్ని పెంచనున్నాయే తప్పా ప్రస్తుతం ఉన్న మాదిరిగా యాంత్రికంగా మాత్రం ఉండదు' అని సత్య నాదెళ్ల వెల్లడించారు. ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్ హబ్ ఏఐ కోడింగ్ హెల్పర్ వంటి యాక్సెస్ ఇస్తామన్నారు. ఏఐ సాయంతో మరింత వేగంగా పని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన వెల్లడించారు. దాదాపు ఏడాది నుంచి మైక్రోసాఫ్ట్ కంపెనీ ఉద్యోగుల సంఖ్యలో మార్పులు లేవు. 2022 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఆ కంపెనీలో ఉద్యోగుల సంఖ్య ప్రతి సంవత్సరం 22 శాతం మేర పెరుగుతూ వచ్చింది.

## అక్టోబర్‌లో 13 శాతం పెరిగిన రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలు

ప్రముఖ ద్విచక్రవాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ అక్టోబర్ నెలలో అమ్మకాల్లో సత్తా చాటింది. పండగ సీజన్ డిమాండ్, మార్కెట్‌లో సానుకూల సెంటిమెంట్ కారణంగా గతేడాది ఇదే నెలతో పోలిస్తే మొత్తం విక్రయాల్లో 13 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ ఏడాది అక్టోబర్‌లో 1,24,951 యూనిట్లను విక్రయించగా, గతేడాది ఇదే సమయంలో ఈ సంఖ్య 1,10,574 యూనిట్లుగా ఉంది. కంపెనీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, దేశీయ అమ్మకాలు 15 శాతం పెరిగి 1,01,886 యూనిట్ల నుంచి 1,16,844 యూనిట్లకు చేరాయి. అయితే, ఎగుమతులు మాత్రం నిరాశపరిచాయి. గతేడాది 8,688 యూనిట్లుగా ఉన్న ఎగుమతులు, ఈసారి 7 శాతం తగ్గి 8,107 యూనిట్లకు పరిమితమయ్యాయి. పండగ సీజన్ ఉత్సాహం దేశవ్యాప్తంగా అమ్మకాలకు ఊతమిచ్చిందని ఐషర్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి. గోవిందరాజన్ తెలిపారు. "సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 2.49 లక్షల మోటార్‌సైకిళ్లను విక్రయించి రికార్డు సృష్టించాం. మా కంపెనీ చరిత్రలో పండగ సీజన్‌లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన. మా బ్రాండ్‌పై రైడర్లకు ఉన్న అచంచలమైన అభిమానానికి ఇది నిదర్శనం" అని ఆయన వివరించారు.



రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల వృద్ధి, దేశంలోని టూవీలర్ పరిశ్రమ మొత్తం పుంజుకుంటున్న తరుణంలో జరగడం గమనార్హం. జీఎస్టీ సంస్కరణలు, పండగ డిమాండ్‌తో టీవీఎస్ మోటార్, సుజుకి మోటార్‌సైకిల్ వంటి ఇతర ప్రముఖ కంపెనీలు కూడా అక్టోబర్‌లో 8 నుంచి 11 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సెంటిమెంట్, కొత్త మోడళ్ల విడుదల వంటి అంశాలు దీపావళికి ముందు టూవీలర్ అమ్మకాలకు మరింత ఊపునిచ్చాయని విశ్లేషకులు భావిస్తున్నారు. క్లాసిక్ 350, బుల్లెట్, హంటర్ 350, హిమాలయన్ వంటి మోడళ్లతో మిడ్-సైజ్ మోటార్‌సైకిల్ సెగ్మెంట్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది.

# స్పోర్ట్స్

# 'వరల్డ్ కప్ టీమ్'లో ఆ నలుగురు.. ఓపెనర్‌గా మంధాన!

వన్డే ప్రపంచకప్‌లో తడబాటు నుంచి గొప్పగా పుంజుకొన్న భారత జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. భావి తరాలకు స్ఫూర్తినిచ్చే విజయంతో మహిళా క్రికెట్ చరిత్రలో కొత్త చరిత్రను సృష్టించింది. దశాబ్దాల కలను సాకారం చేసుకునేందుకు మైదానంలో సర్వశక్తులు ఒడ్డిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. విజయంతో మెగా టోర్నీకి వీడ్కోలు పలికింది. ఈ పదమూడో సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేసిన నలుగురు భారత క్రికెటర్లు వరల్డ్ కప్ టీమ్ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ లో చోటు దక్కించుకున్నారు. క్రీడాభిమానులను అలరించిన వన్డే ప్రపంచకప్ ముగియడంతో ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో జట్టును ప్రకటించింది. ఇందులో భారత్ నుంచి నలుగురు, రన్నరప్ దక్షిణాఫ్రికా జట్టు నుంచి ముగ్గురు ఎంపికవ్వగా.. ఆస్ట్రేలియా జట్టులోని ముగ్గురు, ఇంగ్లండ్ నుంచి ఒకరికి చోటు లభించింది. టీమిండియా టీమిండియా విజేతగా నిలవడంలో కీలకమైన స్మృతి మంధాన ఓపెనర్‌గా, మిడిలార్డర్ బ్యాటర్‌గా జెమీమా రోడ్రిగ్స్, వికెట్ కీపర్‌గా రీచా ఘోష్.. స్పిన్ ఆల్‌రౌండర్‌గా దీప్తి శర్మలు ఎంపికయ్యారు. మెగా టోర్నీలో నాకౌట్స్‌లో శతకాలతో రెచ్చిపోయిన లారా వొల్వార్డ్ కెప్టెన్, ఓపెనర్‌గా సెలెక్ట్ అయింది. రెండు సెంచరీలు బాదిన అష్ గార్డ్‌నర్, సథర్‌లాండ్, అలనా కింగ్(ఆస్ట్రేలియా), సోఫీ ఎకిల్‌స్టోన్(ఇంగ్లండ్)లు తుది జట్టులో నిలిచారు. వరల్డ్ కప్‌తో వన్డేలకు వీడ్కోలు పలికిన న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డెవినె పన్నెండో ప్లేయర్‌గా ఎంపికైంది. వన్డే వరల్డ్ కప్ టీమ్: స్మృతి మంధాన, లారా వొల్వార్డ్(కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, మరిజానే కాప్, అనబెల్ సథర్‌లాండ్, అష్ గార్డ్‌నర్, రీచా ఘోష్(వికెట్ కీపర్), నడినే డీక్లెర్క్, దీప్తి శర్మ, అలనా కింగ్, సోఫీ ఎకిల్‌స్టోన్. 12వ ప్లేయర్ – సోఫీ డెవినె.



## క్రాంతి గౌడ్‌కు రూ.కోటి నజరానా ప్రకటించిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం!




ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌లో అద్భుతంగా రాణించిన టీమిండియా క్రికెటర్ క్రాంతి గౌడ్‌కు మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. 22 ఏళ్ల యువ బౌలర్ ఎనిమిది మ్యాచుల్లో 5.73 ఎకానమీ రేటుతో బౌలింగ్ చేస్తూ తొమ్మిది వికెట్లు పడగొట్టింది. మెగా ఈవెంట్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చినందుకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ భారత జట్టుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ స్టార్ కాంతి గౌడ్‌కు రివార్డును ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆదివారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో మన అమ్మాయిలు అద్భుతంగా రాణించినందుకు ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానన్నారు. క్రాంతి గౌడ్ మహిళల ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమైనందున సత్కరించాలనుకుంటు న్నానని.. ప్రభుత్వం తరపున రూ.కోటి ప్రోత్సాహకాన్ని ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మ్యాచ్‌లో క్రాంతి అందించిన సహకారాన్ని ప్రశంసించారు. ఆమె ఛతర్‌పూర్, మధ్యప్రదేశ్‌కు గర్వకారణంగా నిలిచిందని.. భారత క్రికెటర్లు ప్రపంచవేదికపై భారతదేశం గర్వపడేలా చేశారన్నారు. కృషి, పట్టుదల, అభిరుచి ఉంటే ఏదైనా సాధించగలరన్న దానికి క్రాంతి సాధించిన విజయం ఉదాహారణ ని సీఎం యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సరికొత్త శిఖరాలను అందుకునేందుకు అవకాశాలు, ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసింది క్రాంతి గౌడ్. ప్రపంచకప్‌లో ఏడు వన్డేలు ఆడింది. అక్టోబర్ 5న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో పాకిస్తాన్‌తో జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో పది ఓవర్లలో 20 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసింది. ఆ మ్యాచ్‌లో భారత జట్టు 88 పరుగుల తేడాతో గెలిచింది. అద్భుత బౌలింగ్ ప్రదర్శనకు ఆ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నది. ఇక ఇప్పటి వరకు 15 వన్డేలు ఆడిన క్రాంతి 5.79 ఎకానమీతో 23 మూడు వికెట్లు తీసింది. ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసింది. బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్ 6/52. బ్యాట్‌తోనూ 682 పరుగులు చేసింది.

## ఊడ్చేసిన ఆఫ్ఘనిస్తాన్



ఆఫ్ఘనిస్తాన్ జట్టు జింబాబ్వేను వారి సొంత గడ్డపై ఊడ్చేసింది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 3–0 తేడాతో కైవసం చేసుకుంది. నిన్న (నవంబర్ 2) జరిగిన నామమాత్రపు మూడో మ్యాచ్‌లో 9 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (92), ఇ?బ్రహీం జద్రాన్ (60) చెలరేగారు. ఆఖర్లో సెదిఖుల్లా అటల్ (35 నాటౌట్) సైతం మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జింబాబ్వే బౌలర్లలో ఈవాన్స్ 2, నగరవ ఓ వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో జింబాబ్వే సైతం అద్భుతంగా పోరాడింది. నిర్ణీత ఓవర్లు బ్యాటింగ్ చేసి 201 పరుగులకు ఆలౌటైంది. సికందర్ రజా (51), బ్రియాన్ బెన్నెట్ (47), ర్యాన్ బర్ల్ (37), ముసేకివా (28) పోరాడారు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో అహ్మద్‌జాయ్ 3, ఫజల్ హక్ ఫారూకీ, ఫరీద్ అహ్మద్ మాలిక్ తలో 2, ముజీబ్, నబీ చెరో వికెట్ తీశారు. ఈ సిరీస్‌కు ముందు ఇరు జట్ల మధ్య జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో జింబాబ్వే ఇన్నింగ్స్ 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

# గోండు గిరిజన మహిళగా రష్మిక మందన్నా




కన్నడ హీరోయిన్ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం మైసా ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట రౌండప్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. రష్మిక మందన్నా టీం అధికారికంగా షూటింగ్ మొదలు పెట్టేసినట్టు తాజాగా వార్త తెరపైకి వచ్చింది. కేరళలోని అథిరప్పిల్లీలో అధికారికంగా నేడు షూటింగ్ మొదలైనట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అంతేకాదు ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందట. ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో మెస్మరైజ్ చేయబోతున్నట్టు ఫస్ట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో ఇరగదీసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా మైసా సినిమాలో ఎలా మెప్పించబోతున్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. రష్మిక మందన్నా సినిమాలో తారక్ పొన్నప్ప నటించడం ఇది రెండోసారి. ఈ మూవీకి ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రాజెక్ట్‌కు పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని సమాచారం.



# రమ్యకృష్ణని ఇలా ఎప్పుడూ చూడలేదు!

రమ్యకృష్ణ పేరు చెప్పగానే ఇప్పటి జనరేషన్‌కి అయితే శివగామి పాత్ర గుర్తొస్తుంది. ఎందుకంటే 'బాహుబలి'లో ప్రభాస్, రానానే కాదు రమ్యకృష్ణ తన యాక్టింగ్‌తో చూపించిన డామినేషన్.. ఈమె సెకండ్ ఇన్నింగ్స్‌కి మంచి పునాది వేసింది. ఇప్పటికీ వరస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న రమ్యకృష్ణ.. మునుపెన్నడూ లేని విధంగా ఓ దెయ్యం సినిమా కోసం కనిపించనుంది. ఆ లుక్స్ ఇప్పుడు తెగ వైరల్ అయిపోతున్నాయి. గత కొన్నాళ్లుగా సినిమాలైతే చేస్తున్నాడు గానీ ఒక్క హిట్ కూడా కొట్టలేకపోతున్న డైరెక్టర్ రాంగోపాల్ వర్మ.. ప్రస్తుతం 'పోలీస్ స్టేషన్ మైన్ భూత్' అనే హారర్ మూవీ తీస్తున్నాడు. మనోజ్ బాజ్‌పాయ్ పోలీస్‌గా చేస్తున్నాడు. కొన్నాళ్ల క్రితం ఈ చిత్రం గురించి చెప్పిన ఆర్జీవీ.. ఓ డాన్ చనిపోయి దెయ్యమవుతాడని, తర్వాత పోలీసులని ఎలా ఇబ్బంది పెట్టాడనేది కాన్సెప్ట్ అని చెప్పుకొచ్చాడు. ఈ సినిమాలో రమ్యకృష్ణ కూడా నటిస్తోందని, ఆమె లుక్ ఇదేనంటూ ఆర్జీవీ రెండు ఫొటోలని పోస్ట్ చేశాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా మాసీగా కనిపించింది. చేతిలో సిగరెట్, ముఖంపై బొట్లు, జీన్స్ ప్యాంట్ ఇలా టామ్ బాయ్ తరహాలో కనిపించింది. అయితే ఈమెది దెయ్యం పాత్ర కాదని ఆర్జీవీ క్లారిటీ ఇచ్చాడు. రీసెంట్‌గానే 'బాహుబలి' మూవీ ఎపిక్ పేరిట రిలీజైంది. దీంతో ఆ మూవీ లవర్స్.. మా శివగామిని ఇలా మార్చేశారేంటి? అని మాట్లాడుకుంటున్నారు.



# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ సినిమాపై తప్పుడు ప్రచారం

జూనియర్ ఎన్టీఆర్ , ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాపై ఈ మధ్య చాలా రూమర్స్ వస్తూనే ఉన్నాయి. మూవీ షూటింగ్ ఆగిపోయిందని కొద్దిరోజులుగా ప్రచారం అయింది. అయితే, ఈ మూవీ రెండు భాగాలుగా రానుందని సోషల్‌మీడియాలో కొత్త ప్రచారం తెరపైకి తీసుకొచ్చారు. 'డ్రాగన్' పేరుతో తెరకెక్కుతున్న ఈ మూవీని మొదట ఒకే భాగంగా నిర్మించాలని మేకర్స్ అనుకున్నారట.. కానీ, రన్ టైమ్ ఎక్కువ రావడంతో రెండు పార్ట్స్‌గా విడుదల చేసేందుకు వారు ప్లాన్ చేసినట్టు ప్రచారం జరిగింది. అయితే, అందులో ఎలాంటి నిజం లేదని ప్రశాంత్ నీల్ టీమ్ తాజాగా ఒక పోస్ట్ చేసింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే కేజీఎఫ్ చిత్రాలను రెండు భాగాలుగా నిర్మించి భారీ విజయాన్ని అందుకున్నారు. సలార్ మూవీని కూడ రెండు పార్ట్స్‌గా విడుదల చేస్తామని తెలిపారు. ఇదే క్రమలో తారక్ సినిమాను కూడా సీక్వెల్ ప్లాన్ చేసే పనిలో ఉన్నారని ఒక వార్త ట్రెండ్ అయింది. అయితే, తాజాగా ప్రశాంత్ నీల్ టీమ్ ఖండించింది. '





# చిరు సినిమాలో వెంకీ పాత్ర ఇదే.. మెగాస్టార్‌తో కలిసి ఓ రేంజ్‌లో సందడి

మెగాస్టార్ చిరంజీవి విక్టరీ వెంకటేష్ కలయికలో భారీ ఎంటర్టైనర్ రానుందనే వార్తతో టాలీవుడ్ అభిమానుల్లో జోష్ మొదలైంది. ఈ ఇద్దరు స్టార్ హీరోలు కలిసి తెరపై కనిపించబోతున్న చిత్రం "మన శంకర వర ప్రసాద్ గారు". ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ చిత్రం తెలుగు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా కూడా మారింది. ఈ చిత్రానికి హిట్ చిత్రాల దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్, పాజిటివ్ ఎనర్జీతో నిండిన కథలను చెప్పడంలో దిట్ట అయిన ఆయన, ఈసారి చిరంజీవి – వెంకటేష్‌ల కలయికను మరింత స్పెషల్‌గా మలచబోతున్నారని సమాచారం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, వెంకటేష్ ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. అయితే అది సాధారణ పాత్ర కాదు. ఆయన పాత్రలో వినోదంతో పాటు కథను కీలక మలుపు తిప్పే ఎమోషనల్ ఎడ్జ్ కూడా ఉంటుందట. ఆయన ఎంట్రీ తర్వాత సినిమా నరేషన్ మరింత ఉత్సాహంగా మారుతుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి, వెంకటేష్ కలిసి నటించిన కొన్ని సన్నివేశాలు ఇప్పటికే షూట్ పూర్తయ్యాయి. వాటిలో ఒక పాటను కూడా చిత్రీకరించారు. ఆ పాట సినిమాకు హైలైట్‌గా నిలవనుందని టీమ్ విశ్వాసం. మెగాస్టార్ మాస్ అటిట్యూడ్, వెంకటేష్ కూల్ కామెడీ, అనిల్ రావిపూడి ప్రత్యేక నేరేషన్ స్టైల్ కలగలిపి ఈ సినిమా పూర్తి ప్యాకేజీ ఎంటర్టైనర్‌గా రానుందని తెలుస్తోంది. చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లోని భారీ సెట్స్‌లో వేగంగా జరుగుతోంది. అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునేలా భావోద్వేగాలు, కామెడీ, ఫ్యామిలీ ఎలిమెంట్స్ మేళవింపుతో స్క్రిప్ట్ రూపొందించబడిందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే సంక్రాంతికి ఈ చిత్రాన్ని విడుదల చేయాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి %–% విక్టరీ వెంకటేష్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం టాలీవుడ్‌లో అత్యంత పెద్ద మల్టీస్టారర్‌గా నిలవనుంది. అభిమానుల అంచనాల ప్రకారం, "మన శంకర వర ప్రసాద్ గారు" వచ్చే ఏడాది బాక్సాఫీస్ వద్ద భారీ హిట్‌గా నిలిచే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ సినిమాకి పోటీగా పలు చిత్రాలు విడుదల అవుతున్నా, అందరి దృష్టి ఈ మూవీపైనే ఉంది.

# నాని తల్లిగా సోనాలి కులకర్ణి

## ది ప్యారడైజ్ టీం కొత్త వార్త ఇదే..!



దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్ ఈ చిత్రంలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఇప్పటికే విడుదల చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రం నుంచి ఆసక్తికర అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు నాని. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుందని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మేకర్స్ అధికారికంగా బర్త్ డే విషెస్ తెలియజేస్తూ స్పెషల్ విషెస్ తెలియజేశారు. ఈ చిత్రంలో సోనాలి కులకర్ణి నాని తల్లిగా కనిపించనుంది. రా స్టేట్‌మెంట్ గ్లింప్స్‌లో లో ఆమె వాయిస్ ఇంటర్‌నెట్‌లో సంచలనం సృష్టించింది. సినిమాలో ఆమె నటన సెన్సేషన్ సృష్టించడం ఖాయం.. అంటూ మేకర్స్ షేర్ చేసిన పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. పూణేకు చెందిన సోనాలి కులకర్ణి తెలుగులో నటిస్తోన్న తొలి సినిమా ఇదే. మరాఠీ, హిందీ, గుజరాతీ, ఇంగ్లీష్, ఇటాలియన్ భాషల్లో పలు సినిమాలు చేసింది సోనాలి కులకర్ణి. మరి శ్రీకాంత్ ఓదెల ఈ సీనియర్ నటిని సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. కిల్ యాక్టర్ రాఘవ ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో కావడం, మరోవైపు నాని-అనిరుధ్ కాంబోలో జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత వస్తున్న సినిమా అవడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.